వేకువ
# సమయం

సంపుటి: 14 సంచిక: 162

VEKUVA SAMAYAM TELUGU DAILY

* Mahabubnagar * Hyderabad * Miryalaguda & Rangareddy సంపాదకులు : కె.భాస్కర్‌రావు రూ.2.00/- పేజీలు 8 తేది: మంగళవారం 07 జూలై 2026



2వ పేజీలో...

ప్రధాని నరేంద్ర మోదీ ఆరు రోజుల విదేశీ పర్యటన ప్రారంభం..

## మణిపూర్‌లో రెచ్చిపోయిన ఉగ్రవాదులు.. ఇద్దరి జవాన్లు మృతి



**సమయం ప్రతినిధి:** మణిపూర్‌లో ఉగ్రవాదులు మరోసారి రెచ్చిపోయారు. ఉఖ్రుల్ జిల్లాలో అస్సాం జవాన్లు ప్రయాణిస్తున్న కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు ఐఈడీ బాంబు పేల్చారు. ఈ ఘటనలో ఇద్దరు జవాన్లు అక్కడికక్కడే మరణించారు. ఈ బాంబు పేలుడు ధాటికి వాహనం పూర్తిగా ధ్వంసం అయింది. పలువురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందిస్తున్నారు. ఈ దాడి జరిగిన వెంటనే భద్రతా బలగాలు ఆ ప్రాంతాన్ని తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఉగ్రవాదుల కోసం గాలింపు చర్యలను భద్రతా బలగాలు ముమ్మరం చేశాయి. ఈ దాడిని మణిపూర్ సీఎం యుమ్నం ఖేమ్‌చంద్ సింగ్ ఖండించారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ తరహా క్రూరమైన హింసను ప్రభుత్వం సహించదని స్పష్టం చేశారు. ఈ అకృత్యాలను చూస్తూ ఉండబోదని పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన వారిని అరెస్ట్ చేసి చట్ట ప్రకారం శిక్షిస్తామని మణిపూర్ సీఎం ఈ సందర్భంగా ప్రకటించారు. సోమవారం మధ్యాహ్నం 1.30 గంటల ప్రాంతంలో ఉఖ్రుల్ పోలీస్ స్టేషన్‌కు సమీపంలోని నుంగ్‌సాంగ్‌ఖోంగ్ వద్ద ఈ ఘటన జరిగిందని పోలీసులు వివరించారు.

## భారత్ - బహామాస్ కీలక దౌత్య ఘట్టం ఆవిష్కృతం



**సమయం ప్రతినిధి:** రాష్ట్రపతి భవన్‌లో కీలక దౌత్య ఘట్టం ఆవిష్కృతమైంది. బహామాస్‌తో పాటు ఐదు దేశాల కొత్త హైకమిషనర్‌లతో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము (President Droupadi Murmu) ఈరోజు (సోమవారం) భేటీ అయ్యారు. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో బహామాస్ హైకమిషనర్ దౌత్య పత్రాల (Credentials) కార్యక్రమం జరిగింది. బహామాస్ కొత్త హైకమిషనర్ పీటర్ నికోలస్ సైమొనెట్ నుంచి దౌత్యపత్రాలను ముర్ము స్వీకరించారు. వాణిజ్యం, వాతావరణ మార్పులు, సుస్థిర అభివృద్ధి రంగాల్లో.. భారత్-బహామాస్ మధ్య సహకారం మరింత బలోపేతం కానుంది. విద్య, సామర్థ్య పెంపు రంగాల్లో కలిసి ఇరుదేశాలు పనిచేయనున్నాయి. కరేబియన్ దేశాలతో దౌత్యపరమైన బంధం మరింత బలోపేతం కానుంది. అంతర్జాతీయ వేదికలపై కలిసి పనిచేయాలని ఇరుదేశాల నిర్ణయం తీసుకున్నాయి. బహామాస్, మొజాంబిక్, నికరాగ్వా, సురినామ్.. గబాన్ రిపబ్లిక్ మంగోలియా రాయబారుల నుంచి దౌత్య పత్రాలు స్వీకరించారు.

## పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై సీఎం రేవంత్ కీలక ఆదేశాలు..



**హైదరాబాద్:** తెలంగాణ పర్యాటక శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించారు. రాష్ట్రంలో పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు కీలక చర్యలు చేపట్టారు. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రం (MCRHRD) క్యాంపస్‌లో సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై వారికి కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా హైదరాబాద్‌లోని పర్యాటక ప్రాంతాలపై ఫుల్ ఫోకస్ పెట్టారు ముఖ్యమంత్రి. గొల్కొండ సమీపంలోని తారామతి బారాదరిని టూరిజం ప్రాంతంగా మరింత అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. దుర్గం చెరువును పూర్తి స్థాయి పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు. మంజీరా, దిల్‌కుషా గెస్ట్ హౌస్‌లను ఆధునికీకరించాలని ఆదేశించారు. టూరిజం హబ్ డెవలప్‌మెంట్ పథకం కింద వికారాబాద్‌ను అభివృద్ధి చేయాలన్నారు. వికారాబాద్‌లోని వీరభద్రస్వామి దేవాలయాన్ని డెవలప్ చేసి యాదాద్రి తరహాలో ఆలయానికి కమిటీ ఏర్పాటు చేయాలని సూచించారు. క్యూర్ పరిధిలోని అటవీ శాఖ భూములను పర్యాటక శాఖతో కలిసి ఎకో టూరిజంగా అభివృద్ధి చేయాలని సీఎం రేవంత్ ఆదేశించారు. గుర్రంగూడ ఎకో పార్క్ తరహాలో భాగ్యనగరంలో ఎకో పార్కులను తీర్చిదిద్దాలని ఆజ్ఞాపించారు. ఫ్యూచర్ సిటీలోని అటవీ భూములను అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దాలన్నారు. అర్బన్ ఫారెస్ట్ తరహాలో ఏర్పాట్లు చేయాలని, ఆ ప్రాజెక్టుల కోసం ప్రత్యేక అధికారిని నియమించి పనులను ముమ్మరం చేయాలన్నారు. పురానాపూల్ హెరిటేజ్ బ్రిడ్జిలను అభివృద్ధి చేసి పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దాలని, బ్రిడ్జిలపై పర్యాటకుల కోసం ఏర్పాట్లు చేయాలని సూచించారు. అవకాశం ఉంటే ట్రాఫిక్‌ను మళ్లించి పర్యాటకులకు అవకాశం కల్పించాలన్నారు ముఖ్యమంత్రి. డిసెంబరులో నిర్వహించే గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌పైనా కసరత్తు ప్రారంభించాలని, సమ్మిట్ కోసం శాఖల మధ్య సమన్వయం కోసం కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు.

## కొత్తగూడలో మంత్రి సీతక్క విస్తృత పర్యటన

▸ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష. ▸ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రారంభం. ▸ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ పంపిణీ

**మహబూబాబాద్, జూలై 6, సమయం ప్రతినిధి :** రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) సోమవారం కొత్తగూడ మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా డివిజనల్ స్థాయి అధికారులతో అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. సుమారు రూ.5 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనంలో తరగతులను మంత్రి ప్రారంభించారు. అనంతరం మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో పాల్గొంటున్న బీఎల్ఓలను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు. ఓటరు జాబితా సవరణలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించే అధికారులకు ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పూర్తి సహకారం అందించాలని కోరారు. అనంతరం కొత్తగూడ, గంగారం మండలాల అభివృద్ధి పనులపై డివిజనల్ స్థాయి అధికారులతో సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ఎస్ఐఆర్, యూరియా పంపిణీ, ఇందిరమ్మ ఇండ్లు, పంచాయతీరాజ్, రోడ్లు, ప్రభుత్వ భవనాలు, విద్య, వైద్యం, అంగన్‌వాడీలు, వ్యవసాయం, పశుసంవర్ధక శాఖ తదితర అంశాలపై శాఖల వారీగా సమీక్షించి, పెండింగ్ పనుల్లో వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో అధికారులు నిబద్ధతతో పనిచేయాలని, తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు



అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గంగారం, కొత్తగూడ మండలాల్లో యూరియా యాప్ సమస్యల కారణంగా రైతులకు మాన్యువల్ విధానంలో పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రపరచి మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించాలని సూచించారు. గ్రామాల్లో పరిశుభ్రత, పచ్చదనం పెంపుపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేసి కేటాయించిన లక్ష్యాన్ని పూర్తి చేయడంతో పాటు అదనపు ఇళ్ల ప్రతిపాదనలు పంపాలని సూచించారు. అడవుల సంరక్షణతో పాటు కోతుల బెడద నివారణకు పండ్ల చెట్లను నాటాలని పేర్కొన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులను ఆర్థికంగా బలోపేతం చేసేలా కొత్త వ్యాపార అవకాశాలపై అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. గృహజ్యోతి పథకం కింద జీరో విద్యుత్ బిల్లుల కోసం ఇప్పటికే సుమారు రూ.4 కోట్ల నిధులు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. చెక్‌డ్యామ్‌లు, కాలువలు, చెరువుల అభివృద్ధి ద్వారా నీటి వనరులను పెంపొందించాలని, గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేసి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ కాపీలను మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పురుషోత్తం, హౌసింగ్ పీడీ, డీఆర్‌డీఓ ప్రాజెక్టు డైరెక్టర్ మధుసూదన్ రాజు, డీపీఓ హరిప్రసాద్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి దేశీరామ్ నాయక్, ఆర్డీఓ రాజేశ్వరి, కొత్త గూడ, గంగారం మండలాల అధికారులు, తహసీల్దార్లు బాలకిషన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



**మహబూబ్‌నగర్, జూలై 6 (సమయం ప్రతినిధి):** ప్రజావాణిలో ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, వినతులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియతో కలిసి అర్జిదారుల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజల సమస్యలను ఓపికగా విన్న కలెక్టర్, ప్రతి దరఖాస్తును పరిశీలించి నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ ప్రజావాణిలో మున్సిపల్, పంచాయతీరాజ్, జిల్లా సంక్షేమం,

**ప్రజావాణిలో 132 వినతుల స్వీకరణ -**
**రెడ్ క్రాస్ సభ్యత్వ నమోదు చేయించుకోవాలని అధికారులకు పిలుపు**

వ్యవసాయం, పౌర సరఫరాలు, భూ సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, పోలీసు, గిరిజన అభివృద్ధి, ప్రణాళిక, విద్యుత్, విద్య, వైద్యారోగ్యం, అటవీ, గ్రామీణ అభివృద్ధి తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 132 వినతులను అధికారులు స్వీకరించారు.

**రెడ్ క్రాస్ సభ్యత్వం నమోదు చేసుకోవాలి :** ప్రజావాణి అనంతరం నిర్వహించిన జిల్లా అధికారుల సమావేశంలో కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు అందరూ Indian Red Cross Societyలో రూ.1,000 చెల్లించి లైఫ్ మెంబర్‌గా సభ్యత్వం నమోదు చేసుకోవాలని సూచించారు. సభ్యత్వ నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు జిల్లా కలెక్టరేట్‌లో ప్రత్యేక నమోదు కేంద్రంతో పాటు కంప్యూటర్ ఆపరేటర్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటో సమర్పిస్తే సభ్యత్వ నమోదు పూర్తవుతుందని, మూడు రోజుల్లో డిజిటల్ సభ్యత్వ గుర్తింపు కార్డును అందజేస్తామని చెప్పారు. జిల్లాలో రెడ్ క్రాస్ సభ్యత్వాన్ని పెంచడం ద్వారా రక్త బ్యాంకుల నిర్వహణ, పేద విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఆర్థిక సహాయం వంటి మానవతా సేవా కార్యక్రమాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యమని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, భూసేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్‌రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ నటరాజ్, డీఆర్ఓ ఎ. నిర్మల, జడ్పీసీఈఓ, ఇన్‌చార్జి డీపీఓ వెంకటరెడ్డి, డీఆర్‌డీఓ నరసింహులు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ప్రజల ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డి. జానకి



**మహబూబ్‌నగర్, జూలై 6 (సమయం ప్రతినిధి):** మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల ఫిర్యాదులు, అర్జీలు, సమస్యలను జిల్లా ఎస్పీ శ్రీమతి డి. జానకి, ఐపీఎస్ స్వయంగా స్వీకరించి, బాధితుల సమస్యలను శ్రద్ధగా ఆలకించారు. ఈ సందర్భంగా ప్రజలు సమర్పించిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించిన ఎస్పీ, సంబంధిత పోలీసు అధికారులు, శాఖల అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి, ప్రతి ఫిర్యాదుపై తక్షణ చర్యలు చేపట్టి, చట్టపరమైన విధానంలో సత్వర పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారించి బాధితులకు న్యాయం జరిగేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. జిల్లా ప్రజలు తమ సమస్యలను నిర్భయంగా పోలీసు శాఖ దృష్టికి తీసుకురావాలని, ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిశీలించి చట్ట ప్రకారం పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ డి. జానకి తెలిపారు.

# సంపాదకీయం

## జనం విజ్ఞతకు జగన్ పరీక్ష!

సంప్రదాయ రాజకీయాలు చేసేవారు ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు గతంలో చేసిన తప్పులను సమీక్షించుకుంటారు. అటువంటి తప్పులు పునరావృతం కానివ్వబోమని భరోసా కల్పిస్తూ ప్రజల విశ్వాసాన్ని తిరిగి చూరగొనడానికి ప్రయత్నిస్తారు. జగన్ రెడ్డి మాత్రం ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు.జగన్ రెడ్డి రాజకీయాలు అంచనాలకు అందవు. అడుగడుగునా వంచన ఉంటుంది. ప్రజలు ఆ విషయం తెలుసుకొనే లోపే ఆయన మరో అస్త్రాన్ని జనం మీదకు వదులుతారు.జగన్ మనసులో ఏముందో తెలియక, మావిగన్‌ను ఎలా సమర్థించాలో తెలియక ఆయన పార్టీ నాయకులు సతమతమవుతున్నారు. మూర్ఖంగా మాత్రమే మావిగన్‌ను ఎన్నికల అజెండాగా ప్రకటించారని భావించలేము. దీని వెనుక కచ్చితంగా కుట్ర దాగి ఉంటుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 50 నుంచి 60 వేల కోట్ల రూపాయలతో రాజధానిలో నిర్మాణాలు జరుగుతున్నాయి. మరో ఏడాదిలో నిర్మాణాలు పూర్తవుతాయి. ఈ దశలో మావిగన్ అని ప్రకటించడమే వింత అని అనుకుంటే, ఇప్పుడు మళ్లీ విజయవాడ చాలదా? అని అంటున్నారు. రాజధానితో ఒక మాజీ ముఖ్య మంత్రి ఇంతలా పరాచికాలు ఆడటం ఏమిటి? కూటమి సమష్టిగా ఉన్నంత వరకు తన పప్పులు ఉడకవని గ్రహించిన జగన్ రెడ్డి ఇప్పుడు కూటమికి అండగా ఉంటున్న వర్గాలను దూరం చేసే పనిలో బిజీగా ఉన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు మధ్య విభేదాలు సృష్టించడానికి చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో... ఇప్పుడు ఓటర్లలో చీలిక తెచ్చే ప్రయత్నాలకు శ్రీకారం చుట్టారు. జగన్ రెడ్డి భావిస్తున్నట్టుగా ఆంధ్రప్రదేశ్ ప్రజలు కేవలం కులం–మతం కోసమే బతుకుతారని భావించలేం. అలా అయితే 2024 ఎన్నికల్లో కుల మతాలకు అతీతంగా కూటమికి మద్దతు ప్రకటించి ఉండే వారు కారు. రాజకీయ పార్టీలకంటే ఓటర్లు ఎక్కువ విజ్ఞతతో వ్యవహరిస్తారని అనేక ఎన్నికలు రుజువు చేశాయి. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల విజ్ఞతకు పరీక్ష పెడుతూనే ఉన్నారు. ప్రజల బలహీనతలను ఔపోసనపట్టిన ఆయన, అందుకు తగ్గట్టుగా రాజకీయ ఎత్తుగడలు వేస్తూ పనిలో పనిగా ఆ ప్రజలకే పరీక్ష పెడుతున్నారు. జగన్‌రెడ్డి మొదటి నుంచీ సంప్రదాయ రాజకీయాలకు భిన్నంగానే అడుగులు వేస్తున్నారు. తండ్రి రాజశేఖరరెడ్డి మరణానంతరం ముఖ్యమంత్రి పదవి ఆశించి భంగపడిన ఆయన కాంగ్రెస్ పార్టీతో విభేదించి... సొంత పార్టీ ఏర్పాటు చేసుకొని కులం–మతం ప్రాతిపదికన సొంత ఓటు బ్యాంకును కూడా ఏర్పాటు చేసుకున్నారు. ఒక్క చాన్స్ అంటూ 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత తనదైన శైలిలో పరిపాలించి... 2024 ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయినప్పటికీ తను ఎంచుకున్న మార్గాన్ని మాత్రం విడిచిపెట్టడం లేదు. అవినీతి కేసులలో విచారణ ఎదుర్కొంటున్న తనను ముఖ్యమంత్రిని చేసిన ప్రజల బలహీనతలను గుర్తించిన జగన్‌రెడ్డి ఇప్పుడు ఓడిపోయిన తర్వాత కూడా ప్రజల ఆ బలహీనతలనే నమ్ముకున్నారు. అర్ధసత్యాలు, అసత్యాలతో ప్రజలను కులాలు, మతాలు, ప్రాంతాల వారీగా విడదీసి అధికారంలోకి వచ్చిన తాను... మళ్లీ అదే బాటలో అధికారంలోకి రాకపోతానా అని నమ్ముతున్నారు. అధికారంలో ఉన్నప్పుడు తన చర్యలను ఎవరు ఎంతగా విమర్శించినా 40శాతం ఓట్లు పొందగలిగిన తాను ప్రజలను మరింతగా విడదీయగలిగితే 2029లో తిరిగి అధికారంలోకి రాకపోతానా అన్న ధీమాతో ఉన్నట్టు కనిపిస్తోంది. సంప్రదాయ రాజకీయాలు చేసేవారు ఎన్నికల్లో ఓడిపోయినప్పుడు గతంలో చేసిన తప్పులను సమీక్షించుకుంటారు. అటువంటి తప్పులు పునరావృతం కానివ్వబోమని భరోసా కల్పిస్తూ ప్రజల విశ్వాసాన్ని తిరిగి చూరగొనడానికి ప్రయత్నిస్తారు. జగన్‌రెడ్డి మాత్రం ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారు. 2024 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత రెండంటే రెండు నెలలు మాత్రమే మౌనంగా ఉండి... ఆ తర్వాత ప్రజలను విడగొట్టే విధానం అమలు చేయడం ప్రారంభించారు. ఇప్పుడు కొత్తగా నరుకుతాం–చంపుతాం అని రప్పా రప్పా నినాదాన్ని అందుకొని ప్రజలను కూడా భయపెట్ట డానికి వెనుకాడటం లేదు. అమరావతిలో రాజధాని ఏర్పాటు చేయడానికి మొదటి నుంచీ విముఖంగా ఉన్న జగన్‌రెడ్డి, తాజాగా మావిగన్ అంటూ సరికొత్త పల్లవి అందుకున్నారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ అజెండా కూడా మావిగన్ అని కుండబద్దలు కొట్టారు. మావిగన్ అనే పేరే ఎబ్బెట్టుగా ఉందని పలువురు అభిప్రాయపడినప్పటికీ జగన్‌రెడ్డి అదే పాట పాడటమే కాకుండా అమరావతి కావాలనుకొనేవారు తెలుగుదేశం పార్టీకి, మావిగన్ కావాల నుకొనేవారు వైసీపీకి ఓటువేస్తారని ప్రకటించారు. సంప్రదాయ రాజకీయాలు చేసేవారు ఇలాంటి ప్రకటనలు చేయరు. "పద్ధతీపాడూ లేకుండా మచిలీపట్నం నుంచి గుంటూరు దాకా ప్రధాన రహదారి వెంట రాజధానిని ఏర్పాటు చేయడమేమిటి? రహదారి పక్కన డాబాలు ఉన్నట్టుగా ప్రభుత్వ కార్యాలయాలు ఉంటాయా?" అని విజ్ఞులు ఈసడించుకుంటున్న విషయం తెలిసి కూడా జగన్‌రెడ్డి మావిగన్‌ను ఎన్నికల అజెండాగా ప్రకటించారంటే అది సాహసమో, దుస్సాహసమో తెలియని పరిస్థితి. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు రాజధానిని నిర్మించుకోవడం కంటే కులం–మతం ముఖ్యమని జగన్‌రెడ్డి బలంగా నమ్ముతున్నట్టు ఉంది. ఈ నమ్మకంతోనే అధికారంలోకి వచ్చిన తర్వాత... అప్పటికే రాజధానిగా ప్రకటించిన అమరావతిలో నిర్మాణాలు నిలిపివేసి మూడు రాజధానులు అని ప్రకటించారు. ఇప్పుడు అమరావతిని రాష్ట్ర రాజధానిగా ప్రకటిస్తూ కేంద్రం పార్లమెంటులో చట్టం చేసినా ఖాతరు చేయకుండా మావిగన్ అనే ప్రతిపాదనను తెర మీదకు తెచ్చారు. జగన్‌రెడ్డి రాజకీయాలు అంచనాలకు అందవు. అడుగడుగునా వంచన ఉంటుంది. ప్రజలు ఆ విషయం తెలుసుకొనే లోపే ఆయన మరో అస్త్రాన్ని జనం మీదకు వదులుతారు. 2019 వరకు అమరావతిపై చేసిన దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మడంతో జగన్‌రెడ్డిలో ఆత్మవిశ్వాసం మరింత పెరిగింది. అయితే, ఆయన అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు తత్వం బోధపడింది. ఈ కారణంగానే విశాఖను కార్యనిర్వాహక రాజధానిగా ప్రకటించినా 2024 ఎన్నికల్లో ఉత్తరాంధ్ర ప్రజలు కూడా వైసీపీని తుక్కు తుక్కుగా ఓడించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశాఖపట్నంలోకి పెట్టుబడులు ప్రవహిస్తున్నాయి. అక్కడ అభివృద్ధి పరుగులు పెడుతోంది. ఉత్తరాంధ్ర ప్రజలు సహజంగానే ఈ పరిణామాల పట్ల సంతోషంగా ఉన్నారు. అయినప్పటికీ ఇప్పుడు విశాఖను కూడా కాదని మావిగన్ పేరిట రాజధాని ఏర్పాటవుతుందని జగన్ ప్రకటించడంలోని ఆంతర్యం వైసీపీ నాయకులకే అంతుపట్టడం లేదు. మావిగన్ అనే మాట తొలుత జగన్ నోటి నుంచి వెలువడినప్పుడు ఆయన వెటకారంగా ఆ మాట అని ఉంటారని అందరూ భావించారు. అయితే, రాజకీయ పరిశీలకుల అంచనాలకు భిన్నంగా ఆయన అదే మాటకు కట్టుబడి ఉండటమే కాకుండా ఇప్పుడు ఏకంగా మావిగన్‌ను ఎన్నికల అజెండాగా ప్రకటించారు. ఇలా ప్రకటించడం ఆత్మహత్యా సదృశం అని వైసీపీకి చెందిన పలువురు అభిప్రాయపడుతున్నప్పటికీ జగన్‌రెడ్డి లెక్క చేయడం లేదంటే ఆయన మనసులో మరేదో కుట్ర దాగి ఉందని భావించాలి. ఆయన మనసులో ఏముందో తెలియక, మావిగన్‌ను ఎలా సమర్థించాలో తెలియక ఆయన పార్టీ నాయకులు సతమతమవుతున్నారు. మూర్ఖంగా మాత్రమే మావిగన్‌ను ఎన్నికల అజెండాగా ప్రకటించారని భావించలేము. దీని వెనుక కచ్చితంగా కుట్ర దాగి ఉంటుంది. అయితే, గతంలో అమరావతికి వ్యతిరేకంగా జరిగిన ప్రచారాన్ని నమ్మి మోసపోయిన ప్రజలు మళ్లీ ఇప్పుడు మావిగన్ ప్రచారాన్ని నమ్మి మోసపోతారా? అన్న ప్రశ్న ఉత్పన్నం అవుతోంది. మావిగన్ అనే పదమే వినడానికి ఎబ్బెట్టుగా ఉంది. ఈ పేరును ప్రజలు కూడా ఎగతాళి చేస్తున్నారు. దీనిపై ట్రోలింగ్ కూడా బాగానే జరిగింది. అయినా జగన్‌రెడ్డి దాన్నే పట్టుకొని వేలాడుతున్నారంటే ఏదో కుట్ర దాగి ఉండకపోతుందా అన్న అనుమానాలు సహజంగానే తలెత్తుతున్నాయి. మావిగన్ ప్రతిపాదన చేసిన జగన్‌రెడ్డిని మతిస్థిమితం లేని వ్యక్తి అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివర్ణించినప్పటికీ... అలా తేలిగ్గా తీసిపారేయలేం.

# ఏళ్ల తరబడి ఫైళ్లు పెండింగ్‌లో పెడితే ఎలా?




నాగర్ కర్నూల్ సమయం ప్రతినిధి (జులై 6): "ప్రజలు ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరుగుతుంటే.. అధికారులు ఫైళ్లను పెండింగ్‌లో పెడితే ఎలా? ఒక టేబుల్ నుంచి మరో టేబుల్‌కు ఫైళ్లను పంపించడం పరిపాలన కాదు. ప్రజల సమస్యలకు చట్టబద్ధమైన, శాశ్వత పరిష్కారం చూపడమే పరిపాలన" అని మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ అనవసరంగా ఫైళ్లను పెండింగ్‌లో ఉంచితే సహించేది లేదని హెచ్చరించారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న రెవెన్యూ, అటవీ, భూ సమస్యలపై మంత్రి జూపల్లి కృష్ణారావు ఆర్డీఓ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఒరిజినల్ ఫైళ్లు, నోట్ ఫైళ్లు, సంబంధిత రికార్డులను తెప్పించి ఒక్కో అంశాన్ని స్వయంగా పరిశీలించారు. ఫైళ్లు ఏ దశలో ఉన్నాయి? ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయి? ఎవరి వద్ద ఆగిపోయాయి? పరిష్కారానికి ఇప్పటివరకు ఏం చర్యలు తీసుకున్నారు? అంటూ సంబంధిత అధికారులపై ప్రశ్నల వర్షం కురిపించారు. గతంలో పలుమార్లు సమీక్షలు నిర్వహించి ఆదేశాలు ఇచ్చినా అనేక అంశాలు ఇప్పటికీ అదే దశలో ఉండటంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "ఒక ఫైల్ మీ వద్దకు వస్తే మరో అధికారికి పంపించి చేతులు దులుపుకోవడం కాదు. క్షుణ్ణంగా పరిశీలించి చట్టబద్ధమైన పరిష్కారం చూపాలి" అని స్పష్టం చేశారు.

16 అంశాలపై క్షుణ్ణంగా ఆరా

ముక్కిడిగుండం, సోమశిల, రామాపురం, ఎల్లూరు, జటప్రోలు, గోపాలపురం శివారు, సింగోటం, కొల్లాపూర్, చింతలపల్లి, సోమశిల రోడ్డు, చౌటబెట్ల శివారుకు సంబంధించిన పోడు పట్టాలు, ఆర్ఓఎఫ్ఆర్, రెవెన్యూ--అటవీ భూ వివాదాలు, జాయింట్ సర్వేలు, పట్టాదారు హక్కులు, లావోని పట్టాలు, భూ రికార్డుల సవరణ, ఫోడి సర్వే, పీఓటీ రెగ్యులరైజేషన్, భూభారతి, వ్యవసాయ మార్కెట్ యార్డు, హార్టికల్చర్ పాలిటెక్నిక్, పర్యాటక ప్రాజెక్టులు సహా మొత్తం 16 అంశాలపై మంత్రి సమీక్షించారు.

అర్జీదారులను పిలిపించి.. అక్కడికక్కడే నిర్ణయం

ప్రతి అంశానికి సంబంధించిన అర్జీదారులను పిలిపించి, గ్రామ పాలన అధికారి (జీపీఓ) నుంచి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, డిప్యూటీ తహసీల్దార్, తహసీల్దార్, సర్వే అధికారులు, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది వరకు సంబంధిత అధికారులందరూ ఒకేచోట కూర్చొని సమస్యలను పరిశీలించాలని ఆదేశించారు. ఎవరి స్థాయిలో ఏ నివేదిక ఇవ్వాలి? ఎవరు ఏ చర్య తీసుకోవాలి? అనే విషయాలను అక్కడికక్కడే నిర్ణయించి రికార్డు చేయాలని సూచించారు. "డివిజన్ స్థాయిలో పరిష్కరించగల ఒక్క ఫైల్ కూడా పెండింగ్‌లో ఉండకూడదు. నివేదికలను నమోదు చేసి ఫైళ్లను వెంటనే పరిష్కరించాలి. కలెక్టర్ స్థాయిలో నిర్ణయం అవసరమైన అంశాలకు పూర్తి ప్రతిపాదనలు, రికార్డులతో ఈరోజే పంపాలి. అనవసరంగా ఫైళ్లను పెండింగ్‌లో ఉంచితే సహించను" అని హెచ్చరించారు.

ప్రతి ఫైల్‌కు కార్యాచరణ.. గడువు

ప్రతి ఫైల్ ఏ దశలో ఉంది? ఎందుకు పెండింగ్‌లో ఉంది? ఏ అధికారి వద్ద ఉంది? తదుపరి ఎవరు ఏ చర్య తీసుకోవాలి? ఎంత గడువులో పరిష్కరించాలి? అనే వివరాలతో స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని మంత్రి ఆదేశించారు. క్యాంపు కార్యాలయం నుంచి వచ్చే ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించాలని సూచించారు. క్షుణ్ణంగా విచారణ జరిపేందుకు కొంత సమయం తీసుకున్నా అభ్యంతరం లేదని, ఫైళ్లను మాత్రం అనవసరంగా పెండింగ్‌లో ఉంచొద్దని స్పష్టం చేశారు. ప్రజలు మళ్లీ అదే సమస్యతో కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా దీర్ఘకాలిక సమస్యలకు చట్టబద్ధమైన, శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు. సమీక్షలో రెవెన్యూ, సర్వే, అటవీ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీ ఆరు రోజుల విదేశీ పర్యటన ప్రారంభం..

మొదటి పేజీ తరువాయి

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇవాళ (సోమవారం) ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ దేశాల పర్యటనకు బయలుదేరారు. జులై 6 నుంచి 11 వరకు కొనసాగనున్న ఈ ఆరు రోజుల పర్యటనలో ఆయా దేశాల అధినేతలతో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు మోదీ. ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించడంతో పాటు వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ఇండో–పసిఫిక్ ప్రాంతీయ సహకారం వంటి అంశాలపై కీలకంగా చర్చించనున్నారు.

అలాగే భారతీయ ప్రవాసులను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు ప్రముఖ వ్యాపారవేత్తలతోనూ సమావేశం కానున్నారు. పర్యటనకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ ఓ కీలక ప్రకటన విడుదల చేశారు. ఇండోనేషియా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ పర్యటనలు భారత యాక్ట్ ఈస్ట్ పాలసీ, మహాసాగర్ విజన్‌కు మరింత బలం చేకూరుస్తాయని ఆయన తెలిపారు. స్వేచ్ఛాయుత, బహిరంగ, సమ్మిళిత ఇండో–పసిఫిక్ ప్రాంత నిర్మాణంపై భారత్ నిబద్ధతను ఈ పర్యటన మరింత బలోపేతం చేస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

ఇండోనేషియా పర్యటన..

ప్రధాని మోదీ జులై 6 నుంచి 8 వరకు ఇండోనేషియాలో పర్యటించనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగుతోంది. ప్రధానిగా నరేంద్ర మోదీ నాలుగోసారి ఇండోనేషియాలో పర్యటిస్తున్నారు. జకార్తాలో అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతోతో ప్రధాని మోదీ సమావేశమై ద్వైపాక్షిక సంబంధాల పురోగతిని సమీక్షించనున్నారు. అనంతరం భారతీయ ప్రవాసులను ఉద్దేశించి భారీ సభలో ప్రసంగించనున్నారు. అలాగే యునెస్కో ప్రపంచ వారసత్వ జాబితాలో ఉన్న యోగ్యకర్తలోని ప్రంబనన్ ఆలయ సముదాయాన్ని సందర్శించనున్నారు.

మెల్‌బోర్న్‌లో అల్బనీస్‌తో భేటీ..

ఇండోనేషియా పర్యటన అనంతరం జులై 8 నుంచి 10 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్‌తో ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. అలాగే ఆ దేశ గవర్నర్ జనరల్ సామ్ మోస్టిన్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకోనున్నారు. ఈ సందర్భంగా నిర్వహించే ఇండియా–ఆస్ట్రేలియా సీఈఓల ఫోరంలో పాల్గొని ఇరు దేశాల ప్రముఖ పారిశ్రామికవేత్తలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. భారతీయ ప్రవాసులతోనూ ప్రత్యేకంగా సమావేశమవుతారు.

దశాబ్దాల తర్వాత న్యూజిలాండ్‌కు..

ఆస్ట్రేలియా పర్యటన అనంతరం జులై 10, 11 తేదీల్లో న్యూజిలాండ్‌లో ప్రధాని మోదీ పర్యటించనున్నారు. ఆ దేశ ప్రధానమంత్రి క్రిస్టోఫర్ లక్సన్ ఆహ్వానం మేరకు ఈ పర్యటన జరుగనుంది. మరోవైపు దాదాపు నాలుగు దశాబ్దాల తర్వాత న్యూజిలాండ్‌ను సందర్శిస్తున్న తొలి భారత ప్రధానమంత్రిగా మోదీ నిలవనున్నారు. ఆక్‌లాండ్‌లో ప్రధాని లక్సన్‌తో సమావేశమై వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, ద్వైపాక్షిక సహకారం తదితర అంశాలపై సమగ్రంగా చర్చించనున్నారు. గత రెండేళ్లలో ఇరు దేశాల మధ్య ముఖ్యంగా వాణిజ్యం, రక్షణ రంగాల్లో నమోదైన పురోగతిని సమీక్షించనున్నారు. అదే సమయంలో ప్రముఖ వ్యాపార, క్రీడా రంగాల ప్రముఖులతోనూ ప్రధాని నరేంద్ర మోదీ సమావేశం కానున్నారు. ఆ తర్వాత భారతీయ ప్రవాసులను ఉద్దేశించి భారీ సభలో ప్రసంగించనున్నారు.

## కోటి దాటేస్తున్న హైదరాబాద్ జనాభా

హైదరాబాద్ : ఉమ్మడి ఏపీలో జనాభా రమారమి ఎనిమిదిన్నర కోట్ల దాకా ఉన్నపుడు 2014లో రెండు తెలుగు రాష్ట్రాలుగా విడిపోయాయి. అందులో ఏపీ జనాభా దాదాపుగా అయిదు కోట్లు ఉంటే తెలంగాణా జనాభా మూడున్నర కోట్లు అని అంచనాలు ఉండేవి. అయితే విభజన తరువాత పుష్కర కాలం గడిచిపోయింది. ఈ క్రమంలో ఇన్నేళ్ళ కాలంలో తెలంగాణా జనాభాలో గణనీయమైన మార్పులు చోటు చేసుకున్నాయి. పెద్ద ఎత్తున జనాభా పెరిగినట్లుగా తాజా అంచనాలు తెలియచేస్తున్నాయి. ఏకంగా మరో కోటి దాకా జనాభా తెలంగాణాలో కొత్తగా జత చేరుతోందని ప్రాథమిక లెక్కలు తెలియచేస్తున్నాయి. దీంతో తెలంగాణా వేగంగా ఎదుగుతూ తన వైపుగా జనాలను ఆకట్టుకుంటున్న మోస్ట్ పాపులర్ స్టేట్ గా ఎమర్జ్ అవుతోంది అని అంటున్నారు. ఇదిలా ఉంటే జనగణన కేంద్రం ఆదేశాల మేరకు దేశమంతటా జరుగుతోంది. అందులో తొలిదశలో కుటుంబాల విషయం సర్వేగా తీసుకుంటే ఒక లెక్క అయితే బయటకు వస్తోంది. తెలంగాణా రాష్ట్రంలో ప్రస్తుతం అయితే కోటీ పద్నాలుగు లక్షల మంది దాకా కుటుంబాలు నివసిస్తున్నాయని అంటున్నారు. అధికారికంగా దీని మీద అయితే ప్రకటన ఇంకా వెలువడాల్సి ఉంది. అదే సమయంలో ఇప్పటికి రెండు సర్వేలు అయితే తెలంగాణాలో జరిగాయి. అందులో ఒకటి రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సర్వేలలో చూస్తే కుటుంబాలు తెలంగాణాలో అధికం అయినట్లుగా తెలుస్తోంది. అంతే కాదు దీని ప్రకారం చూస్తే జనాభా కూడా భారీగానే పెరిగింది అని అంటున్నారు. ఇక తెలంగాణా రాజధాని హైదరాబాద్ గోవా వంటి రాష్ట్రంలోని కుటుంబాల కంటే ఎక్కువగా కలిగి ఉందని ప్రాథమిక సమాచారం చెబుతోంది. దీనికి సంబంధించి మే నెలలో 11వ తేదీ నుంచి జూన్ 9వ తేదీ వరకూ నిర్వహించిన తొలి దశ కుటుంబ సర్వేలో అధికారులు ఇంటింటికీ వెళ్లి కుటుంబాలు, భవనాలు, ఇళ్లు, ఇతర నిర్మాణాల వివరాలను పక్కాగా నమోదు చేశారు. ఈ లెక్కలను తీసుకుంటే కనుక హైదరాబాద్ లో మొత్తం 36 లక్షల మంది దాకా కుటుంబాలు ఉన్నాయని చెబుతున్నారు. ఇది గోవా కంటే ఎక్కువ అని అంటున్నారు. ఇక జనగణన కూడా కేంద్ర ప్రభుత్వం చేస్తోంది. కుటుంబాలు ప్రస్తుతం తొలి దశలో లెక్కగా తేలుతున్నాయి. ఇక రెండవ దశలో వ్యక్తిగత గణన ఉంది. ఆ వివరాలు 2027 ఫిబ్రవరి నుంచి నమోదు చేస్తారు. ఆ వివరాలు కనుక వస్తే మాత్రం తెలంగాణా జనాభా మొత్తం కచ్చితంగా వస్తుందని అంటున్నారు. ఇక్ఫుటికే తాజాగా కేంద్ర హోంశాఖ అన్ని రాష్ట్రాలకు వ్యకిగత గణన కోసం నోటిఫికేషన్ జారీ చేసింది. కుటుంబాలే తెలంగాణాలో కోటీ 14 లక్షలకు పైగా ఉంటే జనాభా ఎంత అన్న చర్చ మొదలైంది. ఒక్కో కుటుంబంలో కనీసంగా నలుగురు వేసుకున్నా ఈజీగా నాలుగున్నర కోట్ల మంది తెలంగాణా జనాభా ఉంటుందని అంటున్నారు. ఇదిలా ఉంటే తెలంగాణాలో రాష్ట్ర ప్రభుత్వం ఆరేడు నెలల క్రితం సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది. అందులో వచ్చిన లెక్క చూస్తే జనాభా మూడు కోట్ల 70 లక్షల దాకా ఉండొచ్చు అని లెక్క తేలింది. అయితే ఈ సర్వేలో మూడు నుంచి నాలుగు శాతం మంది జనాలు పాల్గొనలేదని అంటున్నారు. దాంతో ఈసారి కేంద్ర ప్రభుత్వం నిర్వహించే జన గణనలో మొత్తం పాల్గొంటారు కాబట్టి కచ్చితంగా ఆ లెక్క చూస్తే నాలుగున్నర కోట్ల పైచిలుకు గా తెలంగాణా జనాభా ఉండొచ్చు అని అంటున్నారు.ఇక ఇప్పటికి పదహారేళ్ళ క్రితం 2010లో ఉమ్మడి ఏపీలో నిర్వహించిన జనాభా లెక్కలు చూస్తే తెలంగాణా జనాభా మూడున్నర కోట్లుగా తెలింది. అలాగే కుటుంబాలు అయితే 83 లక్షలుగా ఆనాడు పేర్కొన్నారు. గడచిన కాలంలో కుటుంబాలు కోటీ 14 లక్షలకు చేరుకున్నాయి అంటే 31 లక్షల దాకా పెరిగింది అని వివరాలు చెబుతున్నాయి. ఇక జనాభా కూడా కచ్చితంగా కోటికి పైగా పెరగవచ్చు అని అంటున్నారు. జనాభా ఎంత అన్నది వచ్చే ఏడాది ప్రథామార్ధంలో కచ్చితమైన లెక్క తేలుతుందని అంటున్నారు.

## అమాత్యా... వదిలేదెలా అంటున్న రాజగోపాల రెడ్డి

నల్గొండ : రాజకీయాల్లో అలకలు ఉంటాయి. అవి సత్యభామ లాంటి లాంటి అలకలు. తాను అలిగితే పరమాత్ముడు అంతటి శ్రీ క్రిష్ణుడు వచ్చి మరీ బుజ్జగించి అనుకున్నది నెరవేర్చిన ఉదంతం సత్యభామ వ్యవహారం చెబుతుంది. రాజకీయాల్లో కూడా అలకలు కోరికలు తీర్చుకోవడానికే అని అంటారు. ఆ మాటకు వస్తే అలగని నేతలు బహు తక్కువ. ప్రతీ చోటా ప్రతీ ప్రభుత్వంలో ప్రతీ రాజకీయంలోనూ అలకలు పూనిన వారు ఎంతో మంది కనిపిస్తారు. అయితే అందరి అలకలు తీరాలని ఏమీ రూల్ లేదు, అలా అలకలు ఎక్కువగా ఉన్నా విలువ తగ్గి రొటీన్ అయిపోయే సీన్ కూడా ఉంటుంది. ఇక విషయానికి వస్తే తెలంగాణా కాంగ్రెస్ లో సీనియర్ నేత మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అలకలు ఎపుడూ చర్చనీయాంశం అవుతూనే ఉన్నాయి. సినిమాలో రేంజ్ ప్లాన్ వింటే షాకవుతారు ఆనాడే బీజం పడింది : కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణాలో వచ్చి రెండున్నరేళ్ళు దాటింది. మంత్రివర్గంలో తనకు సీటు దక్కుతుందని ఎంతగానో భావించిన రాజగోపాల్ రెడ్డి తనకు చాన్స్ ద క్కకపోవడంతోన అలకపానుపు ఎక్కారు. సగం పాలన పూర్తి అయినా ఆయన అలక పానుపు దిగడం లేదు, అదే సమయంలో ఆయన మంత్రి పదవి ముచ్చట కూడా తీరడం లేదు అని అంటున్నారు. దానికి అనేక కారణాలు ఉన్నాయి. ఒకే జిల్లా నుంచి ఇద్దరు ఒకే సామాజిక వర్గం నేతలు మంత్రులుగా ఉన్నారు. ఉత్తం కుమార్ రెడ్డి, అలాగే కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఈ ఈక్వేషన్ ఇలా ఉంటే కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా రాజగోపాల్ రెడ్డి అన్న. దాంతో ఒకే కుటుంబంలో మంత్రులుగా ఇద్దరికి చాన్స్ అసలు ఇవ్వరు, ఆ విధంగా చూస్తే రాజగోపాల్ రెడ్డికి అసలైన అడ్డంకి ఇంట్లోనే ఉంది అని అంటున్నారు. కాబట్టి తనకు మంత్రి పదవి దక్కాలి అన్నది రాజగోపాల్ రెడ్డి వాదన. అయితే ఎవరు ఏ హామీ ఇచ్చినా మంత్రివర్గం కూర్పు అంటే అనేక ఈక్వేషన్స్ ఉంటాయి. దాంతో ఎంత దగ్గర వారికి అయినా ఒక్కోసారి చాన్స్ దక్కకపోవచ్చు. సొంత అన్నయ్య వెంకటరెడ్డి త్యాగం చేస్తే తప్పకుండా రాజగోపాల్ రెడ్డి కోరిక తీరుతుంది, మరి అది జరుగుతుందా అన్నదే మరో ప్రశ్న. ఇదిలా ఉంటే సమయం వచ్చినపుడల్లా తన అసలైన అలకకు కొత్త విషయాలు జోడించి కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దల మీద విమర్శలు చేస్తున్నారు రాజగోపాల్ రెడ్డి, లేటెస్ట్ గా చూస్తే ఆయన ఒక విషయం మీద అలిగారు, ఆగ్రహించారు.

## ఇక రేవంతు... రంగంలోకి...

హైదరాబాద్ : 31 నెలలుగా ప్రభుత్వాన్ని నడిపిస్తున్న రేవంత్ సర్కారుకు చిన్ని చిన్న ఇబ్బందులు.. ఇరుకున పడిన సందర్భాలు ఉన్నప్పటికి.. తాజాగా రెండు అంశాల మీద ఆయన ప్రభుత్వం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటుందన్న భావన అంతకంతకూ పెరుగుతోంది. అయితే.. ఈ రెండు అంశాల్ని ముఖ్యమంత్రి రేవంత్ కాకుండా..ఆయన మంత్రివర్గంలోని ముఖ్యమైన నేతలు టేకప్ చేయటం గమనార్హం. ఆసక్తికర అంశం ఏమంటే.. వారం వ్యవధిలోనే ఒకటికి మూడు అంశాలకు సంబంధించి విపక్షం సంధిస్తున్న అస్త్రాలకు సరైన రీతిలో సమాధానాలు చెప్పే పరిస్థితి లేదన్న మాట బలంగా వినిపిస్తోంది గురుకులాల టెండర్లకు సంబంధించి.. అందులో జరిగినట్లుగా బీఆర్ఎస్ అగ్రనేతలు ఆరోపిస్తున్న భారీ స్కాం అంశం రేవంత్ సర్కార్ ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ అంశంపై బహిరంగ చర్చకు సవాలు విసరటం.. అందుకు స్పందించిన హరీశ్.. తనకు లభించిన అవకాశాన్ని అందిపుచ్చుకొని చర్చకు సిద్ధం కావటం.. ఈ దూకుడును అంచనా వేయటంలో జూపల్లి అండ్ కో ఫెయిల్ కావటంతో.. తదుపరి అడుగు ఎలా వేయాలన్న దానిపై మల్లగుల్లాలు పడుతున్న వేళలో జరగాల్సిన డ్యామేజ్ జరిగిపోయింది వంద రోజుల్లో హామీల పూర్తి.. హైడ్రా.. రైతు రుణమాఫీ.. రైతు భరోసా.. ఇలా పలు అంశాలకు సంబంధించి చికాకులు ఎదురైనప్పటికి.. అవేమీ ప్రభుత్వాన్ని అంతగా ఇరుకున పెట్టింది లేదు.

# అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**ముస్కాన్-12ను విజయవంతం చేయాలి. కలెక్టర్ స్నేహ శబరీష్**





మహబూబాబాద్, జూలై 6, సమయం ప్రతినిధి : ప్రజల సమస్యల పరిష్కారమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని, ప్రతి అర్జీని అధికారులు బాధ్యతగా తీసుకుని నిర్ణీత గడువులో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. అనిల్ కుమార్‌తో కలిసి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణికి వచ్చే ప్రతి దరఖాస్తుపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి చట్ట నిబంధనల మేరకు అర్హులకు న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. నిర్లక్ష్యాన్ని ఏమాత్రం సహించబోమని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, విద్యుత్ సరఫరా, మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాఠశాల ఆవరణలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ప్రజావాణిలో జిల్లాలోని వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు ప్రధానంగా భూ సమస్యలు, డబుల్ బెడ్రూమ్ ఇళ్లు, ఆసరా పింఛన్లు, ఉపాధి హామీ పథకం, మున్సిపాలిటీ, పంచాయతీ సమస్యలపై వినతిపత్రాలు సమర్పించారు. గార్ల మండలం సీతంపేటకు చెందిన బి. లాలి తమ కుటుంబం నిరుపేద అని, ఇందిరమ్మ జాబితాలో ఎల్-1లో ఉన్న తమకు ఇల్లు మంజూరు చేయాలని కోరారు. కేసముద్రం మండలానికి చెందిన మాలోత్ బిక్షం తన పట్టా భూమిని ఇతరులు అక్రమంగా ఆక్రమించుకున్నారని, ఆ పట్టాను రద్దు చేసి భూమిని తిరిగి ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. మహబూబాబాద్ కేజీబీవీలో కుక్‌గా పనిచేసిన ఎస్.కె. షాహీన్‌కు 2022 నుంచి జీతాలు చెల్లించలేదని, బకాయిలు ఇప్పించాలని కోరారు. గూడూరు మండలం ఎపూరుకు చెందిన ఈరబోయిన వెంకన్న గ్రామ పాఠశాల ఆవరణలోని చేతిపంపును పూడ్చివేసి నిర్మాణం చేపట్టారని, దానిని తొలగించి చేతిపంపును పునరుద్ధరించాలని వినతిపత్రం అందించారు. ప్రజావాణిలో మొత్తం 225 దరఖాస్తులు అందగా, వాటిని శాఖల వారీగా కంప్యూటరైజ్ చేసి సంబంధిత అధికారులకు ఆన్‌లైన్ ద్వారా పంపించారు. నిర్ణీత గడువులోగా సమస్యలను పరిష్కరించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టరేట్‌లో ఆపరేషన్ ముస్కాన్-12 పోస్టర్‌ను కలెక్టర్ స్నేహ శబరీష్ ఆవిష్కరించారు. ఈ నెల 31 వరకు జిల్లావ్యాప్తంగా ఆపరేషన్ ముస్కాన్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. తప్పిపోయిన, పారిపోయిన పిల్లలను గుర్తించి వారి కుటుంబాలకు చేర్చడంతో పాటు బాలకార్మికులను రక్షించి పునరావాసం కల్పించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో నమోదైన మిస్సింగ్ పిల్లల వివరాలను సేకరించి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఇటుక బట్టీలు, బేకరీలు, మెకానిక్ షాపులు, నిర్మాణ పనులు, వ్యవసాయ క్షేత్రాలు తదితర ప్రాంతాల్లో బాలకార్మికులను పనిచేయించడం నేరమని హెచ్చరించారు. ఈ కార్యక్రమాల్లో డీఆర్వో నాగలక్ష్మి, ఇన్‌చార్జి జిల్లా సంక్షేమ శాఖ అధికారి శిరీష, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నాగమణి, సామాజికవేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నేడు నర్వ మండలంలో మంత్రి శ్రీహరి పర్యటన

**రైతుల సాగునీటి కలను సాకారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

మక్తల్ : నర్వ మండలంలోని నాగిరెడ్డిపల్లి మరియు బెక్కర్ పల్లి గ్రామాల లిఫ్ట్ ఎత్తిపోతల పథకల మరమ్మత్తు పనులు ప్రారంభోత్సవం రూ.4.58 కోట్ల నిధులతో శంకుస్థాపన చేయనున్నారు. ఈ పనులు పూర్తయిన తర్వాత నర్వ మండలంలోని నాగిరెడ్డిపల్లి, బెక్కర్ పల్లి, పెద్దకడుమూర్, యంకి,గ్రామలతో పాటు పరిసర ప్రాంత రైతులకు సాగునీటి సౌకర్యం మరింత మెరుగుపడి వ్యవసాయాభివృద్ధికి కొత్త ఊపిరి లభించనుంది. మంత్రి డాక్టర్ శ్రీ వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవ, కృషి ఫలితంగానే ఈ నిధులు మంజూరయ్యాయని, రైతుల సంక్షేమ అభివృద్ధికి ఆయన నిరంతరం కృషి చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్వ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మైనార్టీ,నాయకులు, కార్యకర్తలు, రైతులు, యువత, మహిళలు మరియు మండల రైతులందరు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నా3మన్నారు.

## ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియ వేగవంతం



జడ్చర్ల , జూలై 6 :సమయం ప్రతినిధి : ప్రత్యేక ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమం జడ్చర్ల నియోజకవర్గంలో ముమ్మరంగా బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు) ఇంటింటికీ వెళ్లి ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాలను పంపిణీ సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు వరకు 220603 పంపిణి చేశారని అధికారాలు తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ లేదా సేకరణకు సంబంధించి ఏవైనా సందేహాలు, సమస్యలు ఉంటే జీపీఓ/సూపర్‌వైజర్ శ్రీ నాగేశ్వర్‌ను 9951949469 నంబర్‌లో సంప్రదించాలని అధికారులు సూచించారు. గ్రామీణ ప్రాంతాల ఓటర్లు తమ గ్రామానికి సంబంధించిన జీపీఓలు లేదా సూపర్‌వైజర్లను సంప్రదించి అవసరమైన సమాచారం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు అధికారులు సిబ్బందితో పాటు జీపీఓలు, సూపర్‌వైజర్ల ప్రతిరోజు ఫారాల పంపిణీ, సేకరణ పురోగతిని పరిశీలిస్తూ కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



జడ్చర్ల , జూలై 6, సమయం ప్రతినిధి : జడ్చర్ల పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ గారి వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి మాజీ మంత్రి డా. సి. లక్ష్మారెడ్డి గారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా. సి. లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కీలక పాత్ర పోషించడంతో పాటు సామాజిక న్యాయం, సమానత్వం కోసం జీవితాంతం కృషి చేసిన మహానేత అని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రామ్మోహన్, కొడిగల్ యాదయ్య, కృష్ణారెడ్డి, కరాటే శ్రీను, నాగిరెడ్డి, పిట్టల మురళి తదితరుల స్థానిక నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## సజావుగా కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (SIR)-2026 కార్యక్రమం

వనపర్తి, సమయం ప్రతినిధి : ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ (SIR)-2026 కార్యక్రమం జవాబుదారీతనంతో పాటు సజావుగా సాగుతోందని భారతీయ జనతా పార్టీ నాయకులు, 13వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కొండోజు గోపీనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ద్వారా అక్రమ ఓటర్లను గుర్తించి తొలగించడం, ఓటరు జాబితాలో పారదర్శకత, నిజాయితీని పెంపొందించడం లక్ష్యమని అన్నారు. 13వ వార్డు పరిధిలో బూత్ అధికారులు, వీఆర్వోల పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్దేశిత విధానంలో చురుకుగా కొనసాగుతోందని, అర్హులైన ఓటర్ల వివరాలను సక్రమంగా నమోదు చేయడంతో పాటు నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నమోదులను గుర్తించడం ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. అలాగే, గత పాలకుల హయాంలో అక్రమ వలసలు పెరగడం వల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు నష్టం వాటిల్లిందని, భద్రతాపరమైన సవాళ్లు కూడా ఎదురయ్యాయని ఆయన ఆరోపించారు.

## పోలింగ్‌తో విద్యార్థినుల్లో ప్రజాస్వామ్య చైతన్యం



మహబూబాబాద్, జూలై 06, సమయం ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని ముత్యాలమ్మగూడెం ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో సోమవారం మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులకు ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల ప్రక్రియ, ఓటు హక్కు ప్రాముఖ్యతపై ప్రత్యక్ష అనుభవం ద్వారా అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలింగ్ కేంద్రంలో అనుసరించే విధానాలను యథాతథంగా ఏర్పాటు చేసి విద్యార్థినులను ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములను చేశారు. పోలింగ్ అధికారి, పోలింగ్ సిబ్బంది, ఓటర్లు, అభ్యర్థులు వంటి పాత్రలను విద్యార్థినులే పోషిస్తూ ఎన్నికల నిర్వహణను ప్రత్యక్షంగా అనుభవించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రజాస్వామ్య ప్రభుత్వ వ్యవస్థ, ఎన్నికల నిర్వహణ విధానం, ఓటర్ల పాత్ర, ప్రజాప్రతినిధులను ఎన్నుకునే ప్రక్రియ వంటి అంశాలను విద్యార్థినులకు సులభంగా వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా ఎన్నికలపై స్పష్టమైన అవగాహనతో పాటు బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాల్సిన అవసరాన్ని విద్యార్థినులకు తెలియజేశారు. ప్రధానోపాధ్యాయురాలు డి. కోటేశ్వరి ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు మరియు ఇతర ఉపాధ్యాయులు సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం యాక లక్ష్మి, డిప్యూటీ వార్డెన్ మొగిలయ్య కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ వినూత్న కార్యక్రమం ద్వారా విద్యార్థినుల్లో ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల పట్ల బాధ్యత, ఓటు హక్కు ప్రాముఖ్యతపై చైతన్యం పెంపొందిందని ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు ఉత్సాహంగా మాక్ పోలింగ్‌లో పాల్గొని ఎన్నికల ప్రక్రియను ఆసక్తిగా నేర్చుకున్నారు.

## విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కలెక్టరేట్ ఎదుట గంటపాటు ధర్నా





మహబూబాబాద్, జూలై 06, (సమయం ప్రతినిధి) : ప్రభుత్వ విద్యాసంస్థల్లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద సోమవారం నిర్వహించిన ఛలో కలెక్టర్ కార్యక్రమం ఉద్రిక్తంగా మారింది. కలెక్టరేట్‌కు ర్యాలీగా చేరుకున్న విద్యార్థులను పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట చోటుచేసుకోగా, అనంతరం విద్యార్థులు కలెక్టరేట్ ఎదుట గంటపాటు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గంధసిరి జ్యోతిబాసు, జిల్లా నాయకుడు మధు మాట్లాడుతూ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌ల పంపిణీలో జాప్యం జరుగుతోందని, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు భారీగా పెరగడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పెరిగిందని పేర్కొన్న నాయకులు, రాష్ట్ర విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆందోళన సందర్భంగా విద్యార్థులను పోలీసులు అడ్డుకుని బలవంతంగా తరలించే ప్రయత్నం చేయడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ చర్యపై ఎస్ఎఫ్ఐ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ, విద్య మా హక్కు.. మా సమస్యలను ప్రశ్నించే హక్కు కూడా మాకుంది అంటూ నినాదాలు చేశారు. విద్యార్థుల హక్కుల కోసం ప్రశ్నిస్తే అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధం అని పేర్కొన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని ఎస్ఎఫ్ఐ హెచ్చరించింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ఎండి అమీర్, గుండ్ల రాకేష్, బోడకుర్తి మహేష్, కొడవండ్ల ఉదయ్, విక్రమ్, లక్ష్మణ్, నవీన్, తాజ్, మహేష్, అశ్విని, అక్షయతో పాటు వందలాది మంది విద్యార్థులు పాల్గొన్నారు.

## రియాల్టీ రంగంలో కొత్త స్టార్ అలియాబాద్!

హైదరాబాద్ : సికింద్రాబాద్-కరీంనగర్ రాజీవ్ రహదారి కి ఆనుకుని ఉన్న శామీర్‌పేట సమీప అలియాబాద్ ప్రాంతం ఉత్తర హైదరాబాద్ స్థిరాస్తి మార్కెట్‌లో సరికొత్త హాట్‌స్పాట్‌గా అవతరిస్తోంది. గతంలో కేవలం ప్రసిద్ధ రత్నాలయ శ్రీ వెంకటేశ్వరస్వామి క్షేత్రంగా, ఆధ్యాత్మిక కేంద్రంగా మాత్రమే సుపరిచితమైన ఈ ప్రాంతం.. ఇప్పుడు వేగంగా పారిశ్రామిక, నివాస హబ్‌గా రూపాంతరం చెందుతోంది. ఇటీవల కాలంలో ఇక్కడ ఇంటర్నేషనల్ స్కూళ్లు, భారీ కమర్షియల్ కాంప్లెక్స్‌లు , గేటెడ్ కమ్యూనిటీ విల్లా ప్రాజెక్టులు వెలుస్తుండటంతో, రాబోయే రోజుల్లో ఇది పశ్చిమ హైదరాబాద్‌లోని మియాపూర్ రేంజ్ కమర్షియల్ వృద్ధిని నమోదు చేయబోతోందని మార్కెట్ వర్గాల తాజా కథనాలు స్పష్టం చేస్తున్నాయి.అలియాబాద్ ప్రాంతానికి ఈ స్థాయి డిమాండ్ పెరగడానికి ప్రధాన కారణం దాని అద్భుతమైన కనెక్టివిటీ, వ్యూహాత్మక లొకేషన్. శామీర్‌పేట జీనోమ్ వ్యాలీ బయోటెక్ హబ్‌కు ఇది అత్యంత సమీపంలో ఉండటం, ఐటీ రంగానికి ప్రత్యామ్నాయంగా ఇక్కడ ఫార్మా, లైఫ్ సైన్సెస్ కంపెనీలు విస్తరిస్తుండటంతో నివాస గృహాలకు గిరాకీ ఒక్కసారిగా పెరిగింది. దీనికి తోడు ఔటర్ రింగ్ రోడ్ ఎగ్జిట్-7 కు కొద్ది నిమిషాల దూరంలోనే ఉండటంతో.. అటు ఘటకేసర్, ఉప్పల్ వైపు, ఇటు మేడ్చల్, గచ్చిబౌలి కారిడార్లకు ప్రయాణం సులభతరమైంది. ఈ భౌగోళిక సానుకూలతలే అలియాబాద్‌ను సామాన్య ఇన్వెస్టర్లకే కాకుండా మెగా డెవలపర్లకు కూడా ఫేవరెట్ జోన్‌గా మార్చాయి.మరోవైపు, ఈ రీజియన్‌ను మరింత అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం మౌలిక సదుపాయాల విస్తరణపై ప్రత్యేక దృష్టి సారించింది. రాజీవ్ రహదారిని మరింత ఆధునీకరించడం, రీజినల్ రింగ్ రోడ్ కనెక్టివిటీ ప్రతిపాదనలు ఈ ప్రాంత స్థిరాస్తి విలువకు మరింత రెక్కలు తొడిగాయి. ఒకప్పుడు కేవలం వీకెండ్ రిసార్టులకు, ఫామ్‌హౌస్‌లకు మాత్రమే పరిమితమైన శామీర్‌పేట-అలియాబాద్ బెల్ట్.. ఇవాళ కార్పొరేట్ హాస్పిటళ్లు, విద్యాసంస్థలు, వినోద కేంద్రాల ఏర్పాటుతో పూర్తిస్థాయి శాశ్వత నివాస యోగ్యమైన అర్బన్ టౌన్‌షిప్‌గా మారుతోంది.ప్రస్తుతం పశ్చిమ హైదరాబాద్‌లో ప్లాట్లు లేదా ఫ్లాట్ల ధరలు మధ్యతరగతి శ్రేణికి అందుబాటులో లేకుండా పోవడంతో, చాలామంది ఉద్యోగులు ఉత్తర కారిడార్‌లోని అలియాబాద్ వైపు మొగ్గు చూపుతున్నారు. ఇక్కడ ఇంకా ధరలు రీజనబుల్ రేంజ్‌లోనే ఉండటం, భవిష్యత్తులో స్థిరమైన క్యాపిటల్ అప్రిసియేషన్ గ్యారెంటీగా ఉంటుందనే నమ్మకం ఉండటంతో ఓపెన్ ప్లాట్లకు, గేటెడ్ కమ్యూనిటీ ఫ్లాట్లకు విపరీతమైన బుకింగ్స్ జరుగుతున్నాయి.

సిటీలోనూ ఫుల్ డిమాండ్

ఐటీ కారిడార్‌లో ఐటి ప్రాజెక్టుల మందగమనం, మిగిలిపోయిన స్టాక్ అంటూ సాగుతున్న ఈ ప్రచారంపై క్రెడాయ్, నారెడ్కో లెక్కలు భిన్నమైన నిజాన్ని చెబుతున్నాయి. నెట్‌లో సర్క్యులేట్ అవుతున్న ఈ గణాంకాలు క్షేత్రస్థాయి వాస్తవాలకు చాలా దూరంగా ఉన్నాయని, కేవలం సంచలనం కోసమే ఇలాంటి తప్పుడు నెరేటివ్స్ బిల్డ్ చేస్తున్నారు హైదరాబాద్ మార్కెట్‌లో లాంచ్ అవుతున్న హై-రైజ్ ప్రాజెక్టులు, గేటెడ్ కమ్యూనిటీ టౌన్‌షిప్‌లు పూర్తిగా నిర్మాణ దశ పూర్తి చేసుకుని వినియోగంలోకి రావడానికి కనీసం 3 నుండి 5 ఏళ్ల సుదీర్ఘ సమయం పడుతుంది. బిల్డర్లు రేరా నిబంధనల ప్రకారం దశలవారీగా నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్తుంటారు. ఈ క్రమంలో ప్రాజెక్ట్ ప్రారంభంలో లేదా నిర్మాణంలో ఉన్న ప్రతి ఫ్లాట్‌ను అమ్ముడుపోని ఖాళీ ఫ్లాట్ గా లెక్కగట్టడం ఏమాత్రం సరైనది కాదు. అవి భవిష్యత్తు అవసరాల కోసం పైప్‌లైన్‌లో ఉన్న సప్లై కిందకు వస్తాయే తప్ప, సిద్ధంగా ఉండి ఎవరూ కొనని ఇళ్లు కావు. మార్కెట్ పతనం అవుతోందంటూ సాగుతున్న ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని, మార్కెట్ ఇప్పటికీ అత్యంత స్థిరంగా , పటిష్టంగానే ఉందని డెవలపర్లు పేర్కొంటున్నారు. గత కొన్ని ఏళ్లుగా దేశంలోని ఇతర మెట్రో నగరాలతో పోలిస్తే హైదరాబాద్ అద్భుతమైన వృద్ధి రేటును నమోదు చేస్తూ వస్తోంది.

# పేదల సంక్షేమమే మా ప్రభుత్వ బాధ్యత: డాక్టర్ చిన్నారెడ్డి







## 110 లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

(సమయం ప్రతినిధి వనపర్తి): వనపర్తి జిల్లా కేంద్రం నందు తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి 110లబ్ధిదారులకు38,84,200/-రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు.చిన్నారెడ్డి మాట్లాడుతూసీఎంఆర్ఎఫ్ ద్వారా పేద ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడం ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం అని అన్నారు.సీఎం ఆర్ ఎఫ్ చెక్కుల లబ్ధిదారులకు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు, ప్రభుత్వ భరోసాకు ప్రతీక అని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో వైద్య ఖర్చులతో ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగపడుతోంది అని అన్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడానికి ప్రజా ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుంది అని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి అని అన్నారు.పేద ప్రజలకు న్యాయం చేయడమే మా ప్రజా ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమానంగా ముందుకు తీసుకెళ్తున్నాం అని అన్నారు.ప్రతి పేద కుటుంబం సంతోషంగా ఉండే తెలంగాణ నిర్మాణానికి అందరం కలిసి కృషి చేద్దాం అని అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్ ,వనపర్తి జిల్లామాజీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ దేవన్న యాదవ్, జిల్లామాజీ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ చంద్రశేఖర్, వనపర్తి మండల్ మాజీ సింగల్ విండో అధ్యక్షుడు సహదేవుడు, కౌన్సిలర్ పీతంబర్ నాయక్,గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరహరి, వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షుడు నారాయణ, ఖిల్లా గణపురం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు విజయ్ కుమార్, వనపర్తి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు అనిష్ ,వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి మండల్ NSUI అధ్యక్షుడు ఎత్తం చరణ్ రాజ్,శ్రీరంగాపురం మండల యూత్ కాంగ్రెస్ గంగాధర్, శ్రీరంగాపురం సర్పంచ్ మద్దిలేటి , అయ్యవారిపల్లె సర్పంచ్ కురుమన్న,సీనియర్ నాయకులు మన్యం యాదవ్, యాదయ్య,ఎల్ల స్వామి, శ్రీనివాస్ గౌడ్,హరిబాబు రెడ్డి, కృపాకర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి,ద్వారాపోగు విజయ్ బాబు, నందిమల్ల రామ్,యుగంధర్ రెడ్డి, రామ్ జీ నాయక్, దామోదర్ రెడ్డి,సురేష్, బాల్ రాజు, గోవర్ధన్, బొట్టు శీను, రాములు, కిరణ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు,పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెళ్లికొడుకుకు నూతన వస్త్రాలు అందించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



పెద్దమందడి, జూలై 6 (సమయం ప్రతినిధి): పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన కొమ్ము ఆంజనేయులు వివాహం సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పెళ్లికుమారుడి ఇంటికి వెళ్లి నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటస్వామితో ఆత్మీయంగా ముచ్చటించి, వివాహ ఏర్పాట్లు, కుటుంబ విశేషాలను అడిగి తెలుసుకున్నారు. నూతన దాంపత్య జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో నిండిపోవాలని ఆకాంక్షిస్తూ పెళ్లికొడుకుకు ఆశీర్వాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సాయి చరణ్ రెడ్డి, స్థానిక సర్పంచ్ గంగా రవి, మాజీ సర్పంచ్ వెంకటస్వామి, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పాలమూరు ఎన్నారైల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మాజీ మంత్రి




వనపర్తి : అమెరికా పర్యటనలో ఉన్న మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నార్త్ కరోలైనా రాష్ట్రంలోనీ షార్లెట్ నగరంలో వారి కుటుంబ వేడుకలో పాల్గొన్న అనంతరం పాలమూరు ఎన్నారైల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఆప్యాయ పలకరింపుతో యోగక్షేమాలు తెలుసుకొని సరదాగా గడిపారు ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎన్నారైలు కోరుతూ అందుకు మా సహాకారం ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమములో నాగేశ్వర్ రెడ్డి,రఘువంశీ,రుషికేశ్,కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

## "సర్"(ఓటర్ జాబితా సవరణ)ను సమీక్షించిన రాష్ట్ర కార్యదర్శిమెట్టు.శ్రీనివాస్.

### బి.ఎల్. ఏలకు దిశా నిర్దేశం చేసిన మాజీ కార్పొరేషన్ చైర్మెన్ ఇంతియాజ్ ఇసాక్.



వనపర్తి : మాజీమంత్రి నిరంజన్ రెడ్డి ఆదేశానుసారం వారి స్వగృహంలో పరిశీలకులు మెట్టు.శ్రీనివాస్,ఇంతియాజ్ ఇసాక్ గార్లు బి.ఎల్. ఏల సమావేశం నిర్వహించి పట్టణంలో జరుగుతున్న సర్ ప్రక్రియ జరుగుతున్న విధానాన్ని తెలుసుకొని వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.ఈ సందర్భంగా ఇంతియాజ్ ఇసాక్ మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు అంతే పట్టుదలతో సర్ ప్రక్రియలో పాల్గొనాలి అని మన ఓటు చోరీ కాకుండా చూసుకోవాలి అని సూచించారు. మెట్టు.శ్రీనివాస్ గారు మాట్లాడుతూ సర్ ప్రక్రియలో గందరగోళానికి గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇప్పటివరకు జరిగిన సర్ ప్రక్రియ గూర్చి తెలుసుకొని ఓటర్ నమోదు ఎట్లా చేయాలని సోదాహరణంగా వివరించి బి.ఎల్.ఏ లకు గల సందేహాలను నివృత్తి చేశారు. ఇట్టి కార్యక్రమానికి పట్టణ పార్టీ అధ్యక్షులు పలుస రమేష్ గౌడ్ అధ్యక్షత వహించగా జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, కౌన్సిలర్స్ ముఖ్యనాయకులు ఉన్నారు.

## గ్రామాల్లో యథేచ్ఛగా 'ఎక్స్‌పైరీ' ఆహార పదార్థాల అమ్మకాలు

### కనిపించని ఫుడ్ సేఫ్టీ అధికారులు

గద్వాల : గ్రామీణ ప్రాంతాల్లోని కిరాణా దుకాణాలు, బేకరీలలో కాలం చెల్లిన (ఎక్స్‌పైరీ డేట్ దాటిన) ఆహార పదార్థాలు, వస్తువుల అమ్మకాలు యథేచ్ఛగా సాగుతున్నాయి. అధికారుల నిఘా కొరవడటం, గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన లేకపోవడంతో కొందరు వ్యాపారులు అమాయక ప్రజల, ముఖ్యంగా చిన్న పిల్లల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారు. తాజాహా కేటిదొడ్డి మండలం గంగన్‌పల్లి గ్రామంలోని ఒక కిరాణా దుకాణంలో కాలం చెల్లిన ఆహార పదార్థాలను విక్రయిస్తుండగా ఓ వినియోగదారుడు గమనించి నిలదీశారు. ప్రభుత్వ పాఠశాలకు అత్యంత సమీపంలో ఉన్న ఈ దుకాణంలో నిత్యం పాఠశాల విద్యార్థులు వివిధ కంపెనీల మసాలా రింగ్స్, చిప్స్, బిస్కెట్లు వంటి ఆహార పదార్థాలను కొనుగోలు చేసి తింటున్నారు. గడువు ముగిసిన ఇలాంటి పదార్థాలను తినడం వల్ల చిన్న పిల్లలు అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల్లో ఇంత బహిరంగంగా కాలం చెల్లిన ఆహార పదార్థాలు విక్రయిస్తున్నా.. అటు రెవెన్యూ అధికారులు, ఇటు పంచాయతీ కార్యదర్శులు గానీ, పోలీస్ అధికారులు గానీ కనీసం తనిఖీలు చేసిన పాపాన పోలేదని మండల ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. అధికారుల ఉదాసీనత వల్లే వ్యాపారులు నిబంధనలను బేఖాతరు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ఉన్నతాధికారులు స్పందించి, గ్రామాల్లోని కిరాణ దుకాణాలు, బేకరీ దుకాణాలలో తక్షణమే తనిఖీలు చేపట్టి కాలం చెల్లిన ఆహార పదార్థాలను విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## కౌకుంట్లలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో మాజీ ఎమ్మెల్యే ఆల సమావేశం






దేవరకద్ర : మహబూబ్‌నగర్ జిల్లా, దేవరకద్ర నియోజకవర్గంలోని కౌకుంట్ల మండల కేంద్రంలో కౌకుంట్ల మండల పరిధిలోని రాజోలి, పుట్టపల్లి, ఇస్రంపల్లి, కౌకుంట్ల గ్రామాల బూత్‌ల వారీగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జ్‌లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా చేపట్టాలని, కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (SIR) కార్యక్రమంపై ప్రతి కార్యకర్త పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. అలాగే పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు మరింత బలోపేతం చేసే దిశగా కార్యాచరణ చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తలకు పలు కీలక సూచనలు చేస్తూ, బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

## నర్వ లో మధ్యాహ్న భోజన వర్కర్స్ ధర్నా

మక్తల్ : నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలో మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ మరియు స్కావెంజర్స్ జీతాలు పెంచాలని బీమా సౌకర్యం కల్పించాలని ధర్నా చేస్తూ అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంఈఓ గారికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ కార్మికులు షఫీ బాలస్వామి లక్ష్మీ అలివేలమ్మ చెన్నప్ప అబ్దుల్ రహీం బేగం మంగేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాలానగర్ కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఈవో



బాలానగర్, (సమయం ప్రతినిధి): మహబూబ్‌నగర్ జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీమతి ఐ. విజయ్ కుమారి సోమవారం బాలానగర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని (కేజీబీవీ) ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థినులతో మాట్లాడి వారికి అందుతున్న వసతి సౌకర్యాలు, మెనూ ప్రకారం భోజనం అందు తున్నదా లేదా, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు పూర్తిగా అందాయా అనే విషయాలను అడిగి తెలుసు కున్నారు. పాఠశాల వంటశాల, హాస్టల్ పరిసరాలను పరిశీలించిన ఆమె వంట సిబ్బంది, నాన్–టీచింగ్ సిబ్బం దికి పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈగలు, దోమలు వ్యాపించకుండా చెత్తను ఎప్పటి కప్పుడు గ్రామపంచాయతీ ద్వారా తొలగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాత్రి విధులు నిర్వహి స్తున్న సీఆర్‌టీఈ, పీజీ సీఆర్‌టీలను స్టడీ అవర్స్ నిర్వహణ, విద్యార్థుల పర్యవేక్షణపై వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం కస్తూర్బా గాంధీ బాలిక విద్యాల యాల్లో అన్ని వసతులు కల్పిస్తోందని, అర్హత కలిగిన విషయ నిపుణులైన ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థినులు భయరహిత, సురక్షిత వాతావరణంలో విద్యను అభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని, పాఠశాలకు, జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆమె ఆకాంక్షించారు.

# 8 న ర్యాలంపాడు ఆర్ అండ్ ఆర్‌లో 50 ఇందిరమ్మ ఇండ్లు

# ప్రారంభోత్సవానికి గృహ నిర్మాణ మంత్రి రాక....





గద్వాల : ఈరోజు గద్వాల నియోజకవర్గంలోని ధరూర్ మండలం పరిధిలోని ర్యాలంపాడు ఆర్ అండ్ ఆర్ సెంటర్ భూ నిర్వాసితులు ప్రాంతం ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తయింది. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ (హౌసింగ్)శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి లిప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న సందర్భంగా లిఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి లినిర్మాణమైన ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించడం జరిగింది . ఎమ్మెల్యే మాట్లాడుతూ గద్వాల నియోజకవర్గంలో ధరూర్ మండల పరిధిలోని ర్యాలంపాడు ఆర్‌డఆర్ సెంటర్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇప్పటికీ 256 మందికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం జరిగింది. ఇప్పటికే మంజూరైన వాటిలో మొదటి విడతలు 50 ఇండ్లు ప్రారంభోత్సవానికి

### ర్యాలంపాడు ఆర్ అండ్ ఆర్ లోని నిర్మాణమైన ఇందిరమ్మ ఇళ్లు ను పరిశీలించిన ఎమ్మెల్యే ....

సిద్ధంగా ఉన్నాయి . 200 ఇండ్లు నిర్మాణం 80 శాతం వరకు పనులు పూర్తి కావడం జరిగింది. త్వరలోనే పూర్తి స్థాయిలో ఆర్ అండ్ ఆర్ సెంటర్ నందు 100% ఇండ్లు నిర్మాణం కావడం జరుగుతుందని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామంలో అన్ని మౌలిక సదుపాయాలను కల్పించారు గ్రామంలో నా వంతు కృషి చేస్తానని తెలిపారు. భవిష్యత్తులో ఈ గ్రామానికి అభివృద్ధికి చేసి ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దే విధంగా నా నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని అని తెలిపారు. ఈనెల 8వ తేదీ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీద ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభోత్సవం జరుగును కాబట్టి ఇట్టి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మనవి .. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడ, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, సర్పంచ్ వెంకట్రామిరెడ్డి , నాయకులు మైలగడ్డ చంద్రశేఖర్, చిట్టెం పురుషోత్తం రెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జునోసిస్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా




మహబూబ్‌నగర్, జూలై 6 (సమయం ప్రతినిధి): జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే జునోసిస్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, ఈ వ్యాధులపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పిలుపునిచ్చారు. ప్రపంచ జునోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అధికారుల సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జంతువుల నుంచి మనుషులకు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా సంక్రమించే వ్యాధులను జునోసిస్ వ్యాధులు అంటారని తెలిపారు. వైరస్‌లు, బ్యాక్టీరియా, పరాన్నజీవులు, శిలీంధ్రాల ద్వారా ఈ వ్యాధులు వ్యాపిస్తాయని పేర్కొన్నారు. ప్రజల్లో అవగాహన పెంపొందించడం ద్వారా అనేక ప్రాణాంతక వ్యాధులను నివారించవచ్చని అన్నారు. ప్రజారోగ్య పరిరక్షణలో పశుసంవర్ధక, వైద్య ఆరోగ్య, స్థానిక సంస్థలు, రెవెన్యూ తదితర శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జునోసిస్ వ్యాధుల నివారణలో ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా అత్యంత కీలకమని పేర్కొన్నారు. వ్యాధిగ్రస్త జంతువులతో ప్రత్యక్ష సంబంధం, జంతువుల కాట్లు లేదా గీతలు, కలుషితమైన పాలు, మాంసం, గుడ్లు వంటి ఆహార పదార్థాల వినియోగం, జంతువుల విసర్జనలు, మూత్రం, రక్తంతో సంబంధం, అలాగే దోమలు, పేలు, ఈగలు వంటి వాహకాల ద్వారా ఈ వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని కలెక్టర్ వివరించారు. రేబీస్, బ్రూసెల్లోసిస్, లెప్టోస్పిరోసిస్, ఆంథ్రాక్స్, బర్డ్ ఫ్లూ, స్వైన్ ఫ్లూ వంటి వ్యాధులు ప్రధాన జునోసిస్ వ్యాధులుగా గుర్తించబడినట్లు తెలిపారు. ప్రజలు తమ పెంపుడు జంతువులకు సకాలంలో టీకాలు వేయించాలని, జంతువులను తాకిన తర్వాత తప్పనిసరిగా సబ్బుతో చేతులు శుభ్రంగా కడుక్కోవాలని సూచించారు. పాలను బాగా మరిగించిన తర్వాత మాత్రమే వినియోగించాలని, మాంసం, గుడ్లను పూర్తిగా ఉడికించి తీసుకోవాలని చెప్పారు. అనారోగ్యంతో ఉన్న లేదా చనిపోయిన జంతువులను నేరుగా తాకకుండా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పశువుల షెడ్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు దోమలు, ఈగలు, పేలు వంటి వాహకాల నియంత్రణ చర్యలు చేపట్టాలని, పెంపుడు జంతువుల ఆరోగ్యాన్ని పశువైద్యుల ద్వారా ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలని కోరారు. జునోసిస్ వ్యాధుల నివారణలో ప్రజల భాగస్వామ్యం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, వీటిపై విస్తృత ప్రచారం నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి. హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. శివానంద స్వామి, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 'చేంజ్ టు లెగసీ' థీమ్ CSR సమ్మిట్‌కు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యేకు ఆహ్వానం



మహబూబ్ నగర్ :దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద CSR Summit 2026 నిర్వహణలో భాగంగా, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ని సమ్మిట్ నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ ప్రతిష్ఠాత్మక సమ్మిట్ జూలై 25, 2026న హైదరాబాద్‌లోని బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్, గచ్చిబౌలిలో »»Change to Legacy□□ అనే ప్రధాన థీమ్‌తో ఘనంగా నిర్వహించబడనుంది. సమాజంలో శాశ్వతమైన మార్పును తీసుకువచ్చే ఆలోచనలు, భాగస్వామ్యాలు, వినూత్న కార్యక్రమాలు మరియు సామాజిక ప్రభావాన్ని పెంపొందించే అంశాలపై ఈ సమ్మిట్ వేదికగా నిలవనుంది. ఈ సందర్భంగా యెన్నం శ్రీనివాస్ రెడ్డి సమ్మిట్‌కు హాజరవుతున్నట్లు ధృవీకరించడమే కాకుండా, "విద్య (Education)□□ అనే అంశంపై ముఖ్య వక్తగా (Speaker) తన ప్రసంగాన్ని అందించేందుకు అంగీకరించారు. విద్య ద్వారా సమాజ రూపాంతరం, యువత సాధికారత, ప్రభుత్వం-కార్పొరేట్-స్వచ్ఛంద సంస్థల సమిష్టి భాగస్వామ్యంతో విద్యా రంగంలో సాధించగల దీర్ఘకాలిక మార్పులపై ఆయన తన ఆలోచనలు, అనుభవాలను పంచుకోనున్నారు. ఈ సమ్మిట్‌కు దేశంలోని వివిధ రంగాలకు చెందిన 300 మందికి పైగా కార్పొరేట్ నాయకులు, 1,200కు పైగా స్వచ్ఛంద సంస్థల (Not-for-Profit Organizations) ప్రతినిధులు, జూ= నిపుణులు, విద్యావేత్తలు, సామాజిక సేవా సంస్థల ప్రతినిధులు మరియు ప్రభుత్వ ప్రముఖులు హాజరుకానున్నారు. సమాజ అభివృద్ధికి తోడ్పడే కొత్త భాగస్వామ్యాలు, వినూత్న ఆలోచనలు, ప్రభావవంతమైన జూ= కార్యక్రమాలకు ఈ సమ్మిట్ ఒక కీలక వేదికగా నిలవనుంది. ఈ సందర్భంగా South India□s Largest CSR Summit మేనేజింగ్ డైరెక్టర్ వినిల్ రెడ్డి అడుదొడ్ల, సమ్మిట్ నిర్వహణ బృంద సభ్యులు జతిన్ జహంగీర్ మరియు రాజేశ్వర్ రెడ్డి మట్టా పాల్గొన్నారు. వారు యెన్నం శ్రీనివాస్ రెడ్డి కి సమ్మిట్ విశేషాలను వివరించి, కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఆయన భాగస్వామ్యంపై కృతజ్ఞతలు తెలిపారు. South India□s Largest CSR Summit 2026 లక్ష్యం కార్పొరేట్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రభుత్వ వ్యవస్థలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, »»Change to Legacy□□ అనే భావనను శాశ్వత సామాజిక మార్పుగా మలచేందుకు బలమైన భాగస్వామ్యాలను నిర్మించడం.

## జూలై 10న కేజీ టు పీజీ విద్యాసంస్థల బంద్‌ను జయప్రదం చేయండి




హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేసే విధానాలకు వ్యతిరేకంగా, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఆగడాలను అరికట్టాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు జూలై 10న పిలుపునిచ్చిన కేజీ టు పీజీ విద్యాసంస్థల బంద్‌కు అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) తెలంగాణ రాష్ట్ర సమితి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నదని, ఈ బంద్ కు సంబందించిన గోడ పత్రికను హిమాయత్ నగర్ లోని ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి వలి ఉల్లా ఖాద్రీ/కల్లూరు ధర్మేంద్ర. మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను విలీనం చేయడం, విద్యార్థుల సంఖ్య పేరుతో పాఠశాలలను మూసివేసే ప్రయత్నాలు, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, వీజూా, ఐజూా తదితర కీలక పోస్టులను భర్తీ చేయకపోవడం వల్ల ప్రభుత్వ విద్య తీవ్ర సంక్షోభంలో పడిందన్నారు . మరోవైపు పాఠశాలలు, ఇంటర్ కళాశాలలు, గురుకులాలు, మోడల్ స్కూళ్లు, కేజీబీవీలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో భవనాలు, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు, ల్యాబ్‌లు, లైబ్రరీలు, ఆటస్థలాలు వంటి మౌలిక సదుపాయాల కొరత విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాల్సింది పోయి ప్రైవేట్,కార్పొరేట్ విద్యను ప్రోత్సహించే విధానాలను అమలు చేస్తోందన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు, డొనేషన్లు, క్యాపిటేషన్ ఫీజులు వసూలు చేస్తూ తల్లిదండ్రులను తీవ్ర ఆర్థిక భారం మోపుతున్నా ప్రభుత్వం నియంత్రణలో విఫలమైం దన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో 25 శాతం ఉచిత ప్రవేశాలను ఖచ్చితంగా అమలు చేయాలని , ఖాళీగా ఉన్న ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పోస్టులను వెంటనే భర్తీ చేయాలని , ప్రభుత్వ విద్యాసంస్థలకు తగిన నిధులు విడుదల చేసి నాణ్యమైన విద్య అందించాలని , NEP-2020 అమలుకు ముందు ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యావేత్తలు, ప్రజాసంఘాలతో విస్తృత చర్చలు నిర్వహించాలి అని ఏఐవైఎఫ్ డిమాండ్ చేస్తున్నదన్నారు. విద్య అనేది ప్రతి విద్యార్థి హక్కు. ప్రభుత్వ విద్యను కాపాడడం, పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన, ఉచిత, అందుబాటు విద్యను అందించడం ప్రభుత్వ రాజ్యాంగబద్ధ బాధ్యత. ఈ బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పించుకోకుండా ప్రజల ఒత్తిడి పెంచాల్సిన అవసరం ఉందన్నారు . అందువల్ల జూలై 10న జరిగే కేజీ టు పీజీ విద్యాసంస్థల బంద్‌ను విద్యార్థులు, యువజనులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, తల్లిదండ్రులు, ప్రజాసంఘాలు, ప్రజాస్వామ్యవాదులు విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపునిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నేర్లకంటి శ్రీకాంత్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీమాన్ తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులను అభినందించిన తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి

### గిన్నిస్ వరల్డ్ రికార్డులో పాల్గొన్న విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేత



షాద్‌నగర్, జూలై 6 (సమయం ప్రతినిధి): షాద్‌నగర్ పట్టణంలోని యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ ఇంటర్నేషనల్‌కు చెందిన కరాటే మాస్టర్లు, విద్యార్థులు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల గిన్నిస్ వరల్డ్ రికార్డు కార్యక్రమంలో పాల్గొని ప్రతిభ కనబరిచిన క్లబ్ విద్యార్థులకు సోమవారం హైదరాబాద్‌లోని తన ఛాంబర్‌లో చైర్మన్ శివసేనా రెడ్డి మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరాటేలో విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించడంతో పాటు విద్యాభ్యాసంలోనూ ప్రతిభ కనబరచాలని సూచించారు. తమ తల్లిదండ్రులకు, రాష్ట్రానికి మరింత పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదవ్ బుడోఖాన్ కరాటే క్లబ్ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ యాదవ్, సీనియర్ మాస్టర్లు గోపి, వినయ్, హర్షితతో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## రవాణా శాఖ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి

డీటీఓ శంకర్ నాయక్



మహబూబాబాద్, జూలై 6, సమయం ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లాలో రవాణా శాఖ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా రవాణా అధికారి (డీటీఓ) శంకర్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రత్యేక తనిఖీల సమయంలో చెల్లుబాటు అయ్యే వాహన పత్రాలు లేకపోతే కేసులు నమోదు చేసి భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. జిల్లాలో నమోదైన సుమారు 7 వేల ఆటోరిక్షాల యజమానులు ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ (పీయుసీ) సర్టిఫికెట్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి పత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కమర్షియల్ వాహనాల యజమానులు త్రైమాసిక పన్నులను గడువులోపు చెల్లించాలని, పన్ను బకాయిలు ఉన్న వాహనాలపై కూడా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుని జరిమానాలు విధిస్తామని తెలిపారు. వ్యవసాయ అవసరాల కోసం నమోదైన ట్రాక్టర్లను కమర్షియల్ అవసరాలకు వినియోగించరాదని హెచ్చరించారు. కమర్షియల్ ట్రాక్టర్--ట్రైలర్లకు ప్రతి మూడు నెలలకు త్రైమాసిక పన్ను చెల్లించడంతో పాటు ఫిట్‌నెస్ సర్టిఫికెట్, పర్మిట్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని పేర్కొన్నారు. కంప్రెసర్లు, రోటావేటర్లు అమర్చిన ట్రాక్టర్లకు కూడా త్రైమాసిక పన్ను, ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ వంటి పత్రాలు తప్పనిసరిగా ఉండాలని వివరించారు. అలాగే స్కూల్ బస్సుల యజమానులు త్రైమాసిక పన్నులను సకాలంలో చెల్లించి, ఫిట్‌నెస్, పర్మిట్, ఇన్సూరెన్స్ పత్రాలను ఎప్పటికప్పుడు చెల్లుబాటులో ఉంచాలని సూచించారు. కొత్తగా కొనుగోలు చేసిన వాహనాలను తాత్కాలిక రిజిస్ట్రేషన్ (టీఆర్) గడువు ముగియకముందే శాశ్వత రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. వాహన పన్నులను మీ సేవ కేంద్రాలు, ఆన్‌లైన్ సేవలు లేదా మొబైల్ ఫోన్ ద్వారా సులభంగా చెల్లించుకోవచ్చని చెప్పారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వ్యక్తులకు, ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇచ్చే యజమానులపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని, వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు, పన్నుల రసీదులను సక్రమంగా ఉంచుకోవాలన్నారు.

## పాలమూరు జైలు నుంచి ఫోక్సో కేసు నిందితుడు పరారీ?!

మహబూబ్ నాగర్ : మహబూబ్నగర్ జిల్లా జైలు నుంచి ఫోక్సో కేసు నిందితుడి పరారీ... అమర్ చింత మండలం నందిమల్ల గ్రామానికి చెందిన కిషోర్ కుమార్ రెడ్డి ఈరోజు తెల్లవారుజామున జైలు గోడ దూకి పరారైనట్లు తెలుస్తోంది... ఈ విషయాన్ని జైలు అధికారులు గోప్యంగా ఉంచారు.. కిషోర్ కుమార్ రెడ్డి ఫోక్సో కేసులో నిందితుడుగా జైలులో ఉన్నారు... ఈ వ్యవహారం పై జైలర్ శాఖ డిఐజి మహబూబ్నగర్కు చేరుకొని విచారణ జరుపుతున్నారు. ఓకే సోకేస్ నిందితుడు జైలు నుంచి పరారీ కావడం జిల్లా కేంద్రంలో సంచలనంగా మారింది...




సప్తస్వరాల కర్ణాటక సంగీత సౌరభం బ్రిటన్ వేదికపై సరికొత్త చరిత్ర లిఖించింది. అనాదిగా వస్తున్న సంప్రదాయ రాగాల మాధుర్యాన్ని పాశ్చాత్య లోకానికి పరిచయం చేస్తూ.. రాయల్ బర్మింగ్‌హామ్ విద్యాసంస్థ నుంచి అరుదైన గౌరవ సత్కారం పొందిన తొలి భారతీయ గాయనిగా డాక్టర్ రాధికా బాలకృష్ణన్ రికార్డు సృష్టించారు. సరిహద్దులు దాటిన ఆ స్వర ప్రయాణం కళా లోకంలో భారతీయ ముద్రను మరింత సుస్థిరం చేసింది. సంగీతానికి భాషాభేదాలు లేవు, భౌగోళిక సరిహద్దులు అస్సలే లేవని మరోసారి నిరూపితమైంది. భారతీయ సంప్రదాయ కళలో ఎంతో ప్రాచీనమైన కర్ణాటక సంగీతానికి అంతర్జాతీయ వేదికపై అరుదైన గౌరవం దక్కింది. బ్రిటన్‌లోని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన, ఎంతో చరిత్ర కలిగిన రాయల్ బర్మింగ్‌హామ్ విద్యాసంస్థ.. ప్రముఖ భారతీయ కర్ణాటక సంగీత విద్వాంసురాలు, విద్యావేత్త డాక్టర్ రాధికా బాలకృష్ణన్‌ను తమ అత్యున్నత గౌరవ పురస్కారంతో సత్కరించింది. ఆ విద్యాసంస్థ నిర్వహించిన వార్షిక పట్టభద్రుల మహోత్సవ వేదికపై ఈ అరుదైన ఘనత సాధించిన తొలి కర్ణాటక సంగీత కళాకారిణిగా ఆమె చరిత్ర పుటల్లో నిలిచారు. పాశ్చాత్య లోకంలో భారతీయ నాద బ్రహ్మధ్వనిని వినిపించి.. మన సంస్కృతి వైభవాన్ని దశదిశలా చాటిచెప్పారు.

**విద్యావేత్తగా లోతైన నేపథ్యం**

రాధికా బాలకృష్ణన్ వేదికలపై పాడే అద్భుత గాయని మాత్రమే కాదు, సంగీత శాస్త్రాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేసిన గొప్ప విద్యావేత్త. ఆమె మద్రాస్ విశ్వవిద్యాలయంలోని సంగీత విభాగంలో సహ ఆచార్యురాలిగా సేవలందిస్తున్నారు. ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ సంగీత విద్వాంసులుగా తీర్చిదిద్దుతున్నారు. చిన్నతనం నుంచే స్వరాల ప్రపంచంలో ఓనమాలు దిద్దిన రాధిక.. ఎంతోమంది వద్ద శిష్యరికం చేసి రాగాల లోతును అవపోసన పట్టారు. శృతి, లయ కలయికతో పలికే కర్ణాటక సంగీతంలోని సూక్ష్మ అంశాలను శ్రద్ధగా నేర్చుకుని, ఆ శాస్త్రంపై లోతైన పరిశోధనలు చేసి డాక్టరేట్ కూడా సాధించారు. భారతీయ సంగీత వారసత్వాన్ని తర్వాతి తరాలకు అందించడమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు మన రాగాలలోని మాధుర్యాన్ని, శాస్త్రీయత సులువుగా అర్థమయ్యేలా వివరించడంలో ఆమె ఎంతో కాలంగా కృషి చేస్తున్నారు.

**సంప్రదాయానికి... ఆధునికతకు వారధి**

శాస్త్రీయ సంగీతాన్ని పాడుతూనే నేటితరం ఆలోచనలకు అనుగుణంగా దానిని ఎలా తీసుకెళ్లాలో రాధికా బాలకృష్ణన్‌కు బాగా తెలుసు. పాతకాలపు పద్ధతులను గౌరవిస్తూనే వాటిని ఆధునిక విద్యావిధానంతో ముడిపెట్టడంలో ఆమె విజయం సాధించారు. విదేశాలలో ఉండేవారికి మన సంస్కృతి, ఇక్కడి తాళాలు, రాగాల అమరిక అర్థంకావడం కాస్త కష్టమైన పనే. కానీ ఆమె తన బోధనా నైపుణ్యంతో పాశ్చాత్యులను సైతం భారతీయ నాదం వైపు ఆకర్షించేలా చేశారు. భిన్నమైన సంస్కృతులు ఉన్న రెండు దేశాల మధ్య సంగీతాన్ని ఒక అనుసంధాన శక్తిగా మార్చారు. ఇరు దేశాల కళాకారుల మధ్య పరస్పర అవగాహన పెంచడానికి, సాంస్కృతిక బంధాలను బలోపేతం చేయడానికి ఆమె చేసిన ప్రయోగాలు ఈ రోజు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చిపెట్టాయి.

**భారత్‌కు గర్వకారణం**

పాశ్చాత్య సంగీతానికి పట్టుగొమ్మలాంటి బ్రిటన్ విద్యాసంస్థ.. మన దక్షిణభారత సంప్రదాయ సంగీతానికి ఈస్థాయి గౌరవాన్ని ఇవ్వడం వెనుక దశాబ్దాల కష్టం, పట్టుదల దాగి ఉన్నాయి. సాధారణంగా ఈ విద్యాసంస్థ ప్రపంచవ్యాప్తంగా కళలు, విద్య, సంస్కృతి రంగాలలో అత్యున్నత సేవలు అందించిన అతికొద్దిమంది ప్రముఖులకు మాత్రమే ఈ రకమైన గౌరవ సభ్యత్వాన్ని లేదా ఫెలోషిప్ అందిస్తుంది. ఇప్పటి వరకు ఎందరో అంతర్జాతీయ పాశ్చాత్య కళాకారులు ఈ గౌరవాన్ని అందుకున్నారు. మన దేశం నుంచి ఒక కర్ణాటక సంగీత విద్వాంసురాలికి ఈ పురస్కారం దక్కడం ఇదే మొదటిసారి. ఈ సమకాలీన ప్రపంచంలో శాస్త్రీయ సంగీతాన్ని కొత్త పుంతలు తొక్కించడంలో రాధిక చూపిన ప్రతిభకు ఈ పురస్కారం ఒక మకుటంలా నిలిచింది. ఇది కేవలం ఆమెకు దక్కిన వ్యక్తిగత గౌరవం కాదు, యావత్ భారతదేశానికి గర్వకారణం.

**ఇది పూర్వజన్మ సుకృతం**

ఈ అరుదైన అంతర్జాతీయ పురస్కారాన్ని అందుకున్న డాక్టర్ రాధికా బాలకృష్ణన్ తన సంతోషాన్ని పంచుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. 'ఈ ప్రతిష్ఠాత్మక గౌరవం దక్కడం నా పూర్వజన్మ సుకృతం. నేను నమ్ముకున్న కర్ణాటక సంగీత మాతృశ్రీకి, నన్ను ఈ స్థాయికి చేర్చిన గురువులకు ఈ పురస్కారాన్ని అంకితమిస్తున్నాను. ఈ గుర్తింపు నా బాధ్యతను మరింత పెంచింది. భారతీయ సంగీతంలోని గొప్పతనాన్ని ప్రపంచంలోని ప్రతి మూలకు చేర్చడానికి పాశ్చాత్య, ప్రాచ్య సంగీతాల మధ్య మరిన్ని పరిశోధనలు చేయడానికి నేను నిరంతరం శ్రమిస్తున్నాను" అని చెప్పుకొచ్చారు.

**భావితరాలకు గొప్ప సందేశం**

ఈ అంతర్జాతీయ గుర్తింపు మన సంస్కృతికి, సనాతన సంగీత సంపదకు లభించిన గొప్ప విజయం. పాశ్చాత్య ధోరణుల వైపు యువత అడుగులు వేస్తున్న నేటి కాలంలో, మన శాస్త్రీయ సంగీతానికి ప్రపంచ దేశాలు జేజేలు పలుకుతున్నాయని చెప్పడానికి ఈ ఘటన ఒక ఉదాహరణ. కఠినమైన నియమాలు, నియమావళులు ఉండే కర్ణాటక సంగీతాన్ని ఎంతో సరళంగా, అందరికీ నచ్చేలా వినిపిస్తూ రాధికా బాలకృష్ణన్ సాధించిన ఈ విజయం ఎంతోమంది యువ కళాకారులకు సరికొత్త స్ఫూర్తిని ఇస్తుంది. మన మూలాలను మర్చిపోకుండా నిరంతరం సాధన చేస్తే ప్రపంచంలో ఏ దేశమైనా మన ప్రతిభకు తలవంచక తప్పదని రాధికా బాలకృష్ణన్ నిరూపించారు.

## బతికున్న రైతును చంపేసి రికార్డులు మార్చి.. అధికారి సస్పెండ్



అచ్చంపేట : అచ్చంపేట మండలంలో జీవించి ఉన్న రైతును మృతుడిగా చూపించి భూమి రికార్డులు మార్చిన ఘటనపై కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ కఠిన చర్యలు చేపట్టారు. విచారణలో నిర్లక్ష్యం వెలుగులోకి రావడంతో భూభారతి ఆపరేటర్ మూడవత్ జైపాల్‌ను విధుల నుంచి తొలగించి క్రిమినల్ కేసు నమోదు చేశారు. అప్పటి డిప్యూటీ తహశీల్దార్ ఎ.అశోక్ కుమార్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

## హైద్రాబాద్ బైరామల్‌గూడలో జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్ నియోజకవర్గం బైరామల్‌గూడలో నివాసం ఉంటున్న జర్నలిస్టు కే. వెంకట్ రామ్ రెడ్డి ని ఇటీవల ఆంధ్రప్రదేశ్ పోలీసులు అరెస్ట్ చేసి తీసుకెళ్లిన నేపథ్యంలో, మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి జరిగిన సంఘటనల గురించి తెలుసుకున్న ఆయన, ధైర్యంగా ఉండాలని సూచించారు. బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని, అవసరమైన న్యాయపరమైన సహకారాన్ని అందిస్తామని అన్నారు. అనంతరం మీడియాతో మాజీ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ జర్నలిస్టు, రైతు కుటుంబానికి చెందిన కే. వెంకట్ రామ్ రెడ్డిపై గతంలో కర్నూలులో నమోదు చేసిన కేసులో థర్డ్ డిగ్రీ విధానాలు ప్రయోగించారని, వాటి వల్ల కోలుకోవడానికి నెల రోజుల సమయం పట్టిందని పేర్కొన్నారు. మరో కేసు నమోదవడంతో భయంతో ఆయన వెళ్లకపోతే, ఫోన్‌లను ట్యాప్ చేసి అర్ధరాత్రి సమయంలో ఇంటికి వచ్చి అదుపులోకి తీసుకెళ్లారని అన్నారు. అప్పుడు మహిళ అని కూడా చూడకుండా కుటుంబ సభ్యురాలిని చేతులతో నెట్టివేయడం, ఆమెపై తిరిగి కేసు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించడం అన్యాయమని అన్నారు. ఒక వ్యక్తిని తీసుకెళ్తుంటే, కుటుంబ సభ్యులు "మీరు ఎవరు?" అని ప్రశ్నించడం సహజమేనని అన్నారు. అలాంటి పరిస్థితిలో మహిళ పట్ల అనుచితంగా ప్రవర్తించిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జర్నలిస్ట్ కే వెంకట్ రామ్ రెడ్డిని తీవ్రవాదిని పట్టుకున్నట్టుగా వ్యవహరించడం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని వి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కే వెంకట్ రామ్ రెడ్డి కి ఏ విధమైన హాని జరిగినా, దానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ రామ్ నరసింహ గౌడ్, డా. చెన్నయ్య, బింగి భరత్, యాదగిరి, శ్రీకాంత్, నవీన్ చారి తదితరులు ఉన్నారు.

## 6వ తరగతి ప్రవేశాలకు దరఖాస్తు ఆహ్వానం



మహబూబాబాద్, జూలై 6, సమయం ప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ (వైఐఐఓఈ)లో 2026-27 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణమూర్తి, (జీఈసీవో) వై. గాయత్రి సంయుక్తంగా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో (కేజీబీవీ) చదువుతున్న ప్రతిభావంతులైన 6వ తరగతి విద్యార్థినులకు నాణ్యమైన విద్య, ఆధునిక వసతులు, సమగ్ర వ్యక్తిత్వ వికాసం, క్రీడలు, సాంకేతిక విద్య, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాల అభివృద్ధి లక్ష్యంగా ఈ సంస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ప్రవేశాల కోసం ఈ నెల 12న నిర్వహించే ప్రవేశ పరీక్షకు కేజీబీవీల్లో 6వ తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థినులు తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని అన్ని కేజీబీవీ పాఠశాలలు అర్హులైన విద్యార్థినులను గుర్తించి దరఖాస్తు ప్రక్రియను విజయవంతం చేయాలని కోరారు. ఈ అరుదైన అవకాశాన్ని ప్రతి అర్హత కలిగిన విద్యార్థిని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యాభ్యాసానికి బాటలు వేసుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. ప్రవేశాలకు సంబంధించిన పూర్తి వివరాల కోసం సంబంధిత మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

## కురుమూర్తి స్వామి సన్నిధిలో వరుణ దేవుని పూజ..





దేవరకద్ర : మహబూబ్నగర్ జిల్లా చిన్నచిన్నకుంట మండలం అమ్మ పురం గ్రామంలో పేదల తిరుపతిగా పేరుగాంచిన శ్రీ శ్రీ కురుమూర్తి స్వామివారి దేవస్థానం లో వరుణ యాగం పూజాకార్యక్రమం మీరా జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు కురుమూర్తి స్వామి దేవాలయ చైర్మన్ బత్తుల బాల రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వారణ అధికారి, జూ మదనేశ్వర్ రెడ్డి,అర్చక బృందం,సిబ్బంది పాల్గొన్నారు.

## SIR పేరుతో హిందువుల ఓట్లు గల్లంతు..
# సంచలన ఆరోపణలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్



జగిత్యాల్ జిల్లా : జూలై 6: (సమయం ప్రతినిధి) : తెలంగాణలో ఎన్నికల సంఘం (జుజ×) చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిషన్ (SIR) ప్రక్రియలో కాంగ్రెస్ ప్రభుత్వం AIMIMతో కలిసి హిందువుల ఓట్లను తొలగించే కుట్ర చేస్తోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. జగిత్యాల్ జిల్లాలోని దేశాయిపేట్ గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ, బండి సంజయ్ ఈ వ్యాఖ్యలు చేశారు. హిందు ఆధిక్య ప్రాంతాల్లో డోర్-టు-డోర్ వెరిఫికేషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం, సీనియర్ అధికారులు సహకరించడం లేదని ఆయన ఆరోపించారు. కింది స్థాయి అధికారులు సహకరించినా, పై అధికారులు అడ్డుకుంటున్నారని అన్నారు. బండి సంజయ్ మాట్లాడుతూ, కాంగ్రెస్, వీ×వీ కలిసి తమ ఓట్ బ్యాంకును పెంచుకోవడానికి హిందువుల ఓట్లను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. హిందువులు జాగ్రత్తగా ఉండకపోతే తెలంగాణలో వారు మైనారిటీ అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. హిందూ సమాజం మేల్కొనాలని, ఓట్ల తొలగింపును అడ్డుకోవాలని పిలుపునిచ్చారు.

**ఎస్ఐఆర్ ప్రక్రియ కాంగ్రెస్ బిజెపి పరస్పర విమర్శలు :**

ఎన్నికల సంఘం 2002 తర్వాత తొలిసారి తెలంగాణలో ా×= చేపట్టింది. బూత్ లెవల్ అధికారులు (BLOs) ఇంటింటికీ వెళ్లి ఓటర్ల డేటాను వెరిఫై చేస్తున్నారు. బోగస్ ఓట్లు, చనిపోయినవారి, మారిన చిరునామాల వారి పేర్లు తొలగించడం లక్ష్యం. అయితే ఈ ప్రక్రియలో గ్రామీణ, హిందు ప్రాంతాల్లో సహకారం లోపిస్తోందని బీజేపీ నాయకులు విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ వర్గాలు ఈ ఆరోపణలను ఖండించాయి. ఇది కేవలం రాజకీయ ప్రచారమని, SIR స్వతంత్రంగా ఎన్నికల సంఘం నిర్వహిస్తోందని వారు చెబుతున్నారు. AIMIM కూడా డాక్యుమెంటేషన్ అవసరాలపై ఆందోళన వ్యక్తం చేసింది. తెలంగాణ జనాభా వాస్తవాలు 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణలో హిందువులు సుమారు 85% మంది ఉన్నారు. ముస్లింలు సుమారు 12.7% ఉన్నారు. ఇటీవలి కుల లెక్కలలో కూడా ముస్లిం జనాభా శాతం స్థిరంగా ఉందని సమాచారం. హిందువులు మైనారిటీ అయ్యే ప్రమాదం లేదని డేటా చూపిస్తోంది. అయినప్పటికీ, పట్టణ ప్రాంతాలు (ముఖ్యంగా హైదరాబాద్)లో ముస్లిం జనాభా ఎక్కువగా ఉండటం వల్ల స్థానిక సమీకరణాలు మారవచ్చని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. బండి సంజయ్ వ్యాఖ్యలు వివాదాస్పదమవుతున్న నేపథ్యంలో, ఎన్నికల సంఘం స్పష్టమైన మార్గదర్శకాలతో ప్రక్రియను న్యాయబద్ధంగా పూర్తి చేయాలని అన్ని పార్టీలు డిమాండ్ చేస్తున్నాయి. హిందువులు సహా అన్ని వర్గాల ఓటర్లు తమ వివరాలు సరిగ్గా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ SIR ప్రక్రియ రాబోయే ఎన్నికల్లో కీలక పాత్ర పోషించనుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

## హైమోస్ట్ లైట్లు ప్రారంభించి పాఠశాలకు కంప్యూటర్లు బహుకరించిన ఎంపి అరుణ

నారాయణ పేట : నారాయణపేట జిల్లాలోని బోయిన్ పల్లి గ్రామంలో సీసీ రోడ్లు, హైమాస్ట్ లైట్లను ప్రారంభించాను. అనంతరం గ్రామ సర్పంచ్ వెంకటేష్ సహకారంతో ప్రాథమిక పాఠశాలకు కంప్యూటర్లను బహుకరించడం జరిగింది. గ్రామంలో బస్ స్టాండ్ నిర్మాణం ఆవశ్యకతను గ్రామ సర్పంచ్ నా దృష్టికి తీసుకువచ్చారు. ఆ నిర్మాణం కోసం పూర్తి సహకారం అందిస్తానన్నారు. గ్రామాల్లో అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం నిధులతోనే జరుగుతుంది. రైతులకు సబ్సిడీ ఎరువులు అందించడం, మద్దతు ధర కల్పించడం ఇలా అని విధాలా రైతులకు కేంద్ర ప్రభుత్వం అండగా నిలుస్తుంది. గ్రామంలో ప్రతి ఒక్కరు ఆర్థికంగా ఎదిగితేనే, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత స్థానాల్లో ఉండాలి అంటే శ్రద్ధగా చదువుకోవాలని సూచించారు. SIR పక్రియ కొనసాగుతుంది కాబట్టి ప్రతి ఒక్కరూ ఎన్నికల అధికారులకు సహకరించాలని కోరుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రతంగ్ పాండు రెడ్డి , పగడాకుల శ్రీనివాస్ , లక్ష్మీ కాంత్ రెడ్డి , మున్సిపల్ వైస్ చైర్మన్ మంజుల , కౌన్సిలర్ సత్య రఘుపాల్ , జిల్లా బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



## ప్రతి అర్హుడి ఓటును పరిరక్షించాలి.. బీఎల్‌ఏలు అప్రమత్తంగా పనిచేయాలి

**చింతపల్లిలో బీఎల్‌ఏలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ గారు, జిల్లా అధ్యక్షులు శ్రీ పున్న కైలాష్ నేత దిశానిర్దేశం..!**



దేవరకొండ :చింతపల్లి, జూలై 6: (సమయం ప్రతినిధి) (ఎస్ ఐ ఆర్) ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో బీఎల్‌ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చురుకుగా పాల్గొని, ఓటరు జాబితాలో అర్హులైన ప్రతి ఓటరు పేరు సక్రమంగా ఉండేలా కృషి చేయాలనీ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ లి సూచించారు. చింతపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన బీఎల్‌ఏలు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, బీఎల్ఓలతో నిరంతరం సమన్వయం కొనసాగిస్తూ ప్రతి బూత్‌లోని ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించాలని, అర్హులైన ఏ ఓటరు పేరు కూడా అనవసరంగా తొలగిపోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. "ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదని, ఓటర్ల హక్కులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని పేర్కొన్నారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమ బూత్ పరిధిలో పార్టీ మద్దతుదారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగిస్తూ, వారి ఓటరు వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించాలని సూచించారు. బూత్ స్థాయిలో పటిష్టమైన వ్యవస్థను నిర్మించి ప్రతి ఓటరును చైతన్యపరిస్తేనే పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, ప్రజల మద్దతుతో రాష్ట్రంలో మరోసారి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే లక్ష్యంతో ప్రతి కార్యకర్త అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈసారి దేశంలో రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి అయ్యేంతవరకు బిఎల్ఏ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరింత బలంగా పనిచేయాలని సూచించారు. అలాగే దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని, పార్టీ నాయకత్వాన్ని బలోపేతం చేసే దిశగా బూత్ స్థాయి నుంచే సంస్థాగతంగా పనిచేయాలని సూచించారు. ప్రతి ఓటు విలువను ప్రజలకు వివరించి, ఓటరు జాబితా సక్రమంగా ఉండేలా బీఎల్‌ఏలు ప్రత్యేక బాధ్యతతో వ్యవహరించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు పున్న కైలాష్ నేత, మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జటావత్ హరి నాయక్, మాజీ ఎంపీపీలు కొండూరు భవాని పవన్ కుమార్, రవి నాయక్, మాజీ సర్పంచ్ ముచ్చర్ల గిరి, మాజీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, మాజీ జడ్పీటీసీలు జంగిటి నర్సింహా, మాస భాస్కర్, మాజీ ఎంపీటీసీ ఎరుకల వెంకటయ్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ ఎస్ ఐ ర్ కోఆర్డినేటర్ కొర్ర రాంసింగ్ నాయక్, సర్పంచ్లు కసారపు శ్వేత శ్రీనివాస్, యాచారం యాదిగౌడ్ మరియు బిఎల్ఏలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా పంపిణీ చేయాలి



## ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి
## సహకార సంఘంలో యూరియా పంపిణీని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్

నాగర్ కర్నూల్ సమయం ప్రతినిధి (జులై 6 ): రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యూరియా ఎరువులను సకాలంలో, పారదర్శకంగా, సమర్థవంతంగా పంపిణీ చేయాలని, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే ప్రత్యామ్నాయ పంటలు, లాభదాయకమైన కూరగాయల సాగుపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. సోమవారం ఉదయం బిజినపల్లి మండల కేంద్రంలోని మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ రైతులకు యూరియా పంపిణీ జరుగుతున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలించి, రైతులతో మాట్లాడి ఎరువుల లభ్యత, పంపిణీ విధానం, ఎదురవుతున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు పొందేలా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు, సహకార శాఖ అధికారులతో కలెక్టర్ మండలంలో ప్రస్తుతం ఉన్న యూరియా నిల్వలు, రైతుల డిమాండ్, పంపిణీ ప్రక్రియ, పంటల సాగు విస్తీర్ణం, వర్షపాతం పరిస్థితులు తదితర అంశాలపై సమగ్రంగా ఆరా తీశారు. రైతులకు అవసరమైన సమయంలో ఎరువులు అందుబాటులో ఉండేలా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని, నిల్వలను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు. వ్యవసాయ శాఖ అధికారులు కలెక్టర్‌కు వివరాలు అందిస్తూ బిజినపల్లి మండలంలో ప్రస్తుతం మొత్తం 244 టన్నుల యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, వాటిలో మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 62 టన్నుల యూరియా నిల్వ ఉందని, రైతులు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న అవసరాలకు అనుగుణంగా బయోమెట్రిక్ విధానంలో పారదర్శకంగా పంపిణీ జరుగుతోందని, ఎరువుల కొరత లేకుండా ఎప్పటికప్పుడు అదనపు నిల్వలు కూడా అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు.

మండలంలోని వ్యవసాయ పరిస్థితులను వివరిస్తూ, ఈ ఖరీఫ్ సీజన్‌లో సుమారు 12,345 ఎకరాల్లో పత్తి పంటల సాగు జరిగిందని, ఇప్పటివరకు 31 ఎకరాల్లో వరి, 45 ఎకరాల్లో మొక్కజొన్న, 79 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు ప్రారంభమైనట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. రానున్న రోజుల్లో వర్షాలు కురిసిన వెంటనే సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ......, రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందన్నారు. యూరియా పంపిణీలో ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. యూరియా బ్లాక్ మార్కెట్‌కు వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ప్రతి బస్తా అర్హులైన రైతులకే అందేలా చూడాలని సూచించారు. ఈ ఏడాది వర్షపాతం ఆశించిన స్థాయిలో లేకపోవడంతో రైతులు నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని పంటల ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో అధిక దిగుబడి ఇచ్చే జొన్న, చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలు సాగు చేయడం ద్వారా వ్యయాన్ని తగ్గించుకోవచ్చని, అలాగే మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉన్న లాభదాయకమైన కూరగాయల సాగుపై రైతులకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు. రైతులు శాస్త్రవేత్తలు, వ్యవసాయ విస్తరణ అధికారుల సలహాలు పాటిస్తూ శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపడితే తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చని, వాతావరణ పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ రైతులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందించాలని, పంటల ప్రణాళిక, ఎరువుల వినియోగం, నీటి యాజమాన్యంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట తాహసిల్దార్ మునీరుద్దీన్, నాగర్ కర్నూల్ డివిజన్ వ్యవసాయ శాఖ అధికారి పూర్ణచంద్ర్ రావు, మండల వ్యవసాయ అధికారులు తదితరులు ఉన్నారు.

# మహబూబ్‌నగర్‌లో IIIT క్యాంపస్ నిర్మాణానికి రూపకల్పన సిద్ధం



(సమయం ప్రతినిధి మహబూబ్నగర్) : మహబూబ్ నగర్ నగరంలో ప్రతిపాదిత IIIT కళాశాల క్యాంపస్ నిర్మాణానికి సంబంధించి రూపొందించిన సైట్ లేఅవుట్ ప్లాన్‌ను ప్రభుత్వ విప్, మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి TGEWIDC మేనేజింగ్ డైరెక్టర్ ఘనపతి రెడ్డి, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షఫీ అధికారులతో కలిసి పరిశీలించారు. తెలంగాణ ఎడ్యుకేషన్ ఒ వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (TGEWIDC) ఆధ్వర్యంలో ఈ ప్రాజెక్ట్‌ను సమగ్రంగా రూపకల్పన చేశారు. IIIT కళాశాల క్యాంపస్ "ప్రైడ్ ఆఫ్ మహబూబ్ నగర్" గా ఉండనున్నదని , సుమారు 6 వేల మంది విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేలా ఈ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నట్లు ఆయన తెలిపారు. మొత్తం 40 ఎకరాల విస్తీర్ణంలో , 350 లక్షల ఒట్ తో నిర్మించనున్న ఈ IIIT క్యాంపస్, బెంగళూరు–హైదరాబాద్ జాతీయ రహదారి (NH-44) సమీపంలో ఏర్పాటు చేయనుండటంతో రవాణా సౌకర్యం సులభంగా అందుబాటులో ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రాజెక్ట్‌లో భాగంగా అడ్మినిస్ట్రేషన్ బ్లాక్, అకాడమిక్ బ్లాక్స్, ౹ాఖజ భవనాలు నిర్మించనున్నారు. విద్యార్థుల వసతి కోసం బాలురు, బాలికలకై వేర్వేరు హాస్టల్ భవనాలు ఏర్పాటు చేయనున్నారు. అదేవిధంగా కిచెన్ & డైనింగ్ హాళ్లు, సూపర్ మార్కెట్, హెల్త్ కేర్ సెంటర్, సెక్యూరిటీ బ్లాక్ వంటి మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని లైబ్రరీ, ఆధునిక ల్యాబొరేటరీలు, ఆడిటోరియం, ఓపెన్ థియేటర్, స్టూడెంట్ యాక్టివిటీ సెంటర్లు, గెస్ట్ హౌస్, ఫ్యాకల్టీ క్వార్టర్స్ వంటి సదుపాయాలను కూడా ఏర్పాటు చేయనున్నారు. విద్యార్థుల క్రీడా అభివృద్ధి కోసం విస్తృతమైన క్రీడా మైదానాలు, బాస్కెట్‌బాల్, వాలీబాల్ కోర్టులు కూడా ప్రణాళికలో భాగంగా ఉన్నాయి. క్యాంపస్ అంతటా విశాలమైన అంతర్గత రోడ్లు నిర్మించనున్నారు. తాగునీటి సదుపాయం కోసం బోర్‌వెల్స్, వాటర్ ట్యాంకులు, అలాగే పారిశుధ్యానికి సంబంధించిన సెప్టిక్ ట్యాంకులు వంటి మౌలిక వసతులను సమగ్రంగా కల్పించనున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత మహబూబ్ నగర్ జిల్లాలో విద్యా రంగానికి కొత్త దిశానిర్దేశం అవుతుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. IIIT క్యాంపస్ స్థాపనతో స్థానిక విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందుబాటులోకి రావడంతో పాటు, జిల్లాకు విద్యా కేంద్రంగా గుర్తింపు పెరగనుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# వాసాలమర్రిని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం



సమయం ప్రతినిధి, నల్లగొండ : ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి త్వరలోనే యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో గ్రామంలో కొనసాగుతున్న వివిధ ప్రగతి పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సోమవారం ఉదయం స్వయంగా పరిశీలించారు. అధికారులతో కలిసి 'మార్నింగ్ వాక్' చేస్తూ గ్రామంలోని వీధి వీధినీ క్షేత్రస్థాయిలో సందర్శించి, పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. పర్యటనలో భాగంగా గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లు, ప్రభుత్వ పాఠశాల నూతన భవన నిర్మాణం, సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సరఫరా తదితర మౌలిక వసతుల పనులను ఎమ్మెల్యే నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న పనులను ఎలాంటి జాప్యం లేకుండా యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల సమగ్ర వికాసానికి కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగానే వాసాలమర్రి గ్రామాన్ని రాష్ట్రంలోనే ఒక రోల్ మోడల్ (ఆదర్శ) గ్రామంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్తున్నామని స్పష్టం చేశారు. ఈ నెలలో వాసాలమర్రిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన 'ఇందిరమ్మ ఇళ్ల సామూహిక గృహప్రవేశాల' మహోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్నారని తెలిపారు. సీఎం పర్యటన ఖరారైనందున, ఆలోపే గ్రామంలోని అన్ని రకాల సివిల్, మౌలిక సదుపాయాల పనులను వంద శాతం పూర్తి చేయాలని, వివిధ శాఖల అధికారులు సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ భాస్కరరావు, వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా, మండల స్థాయి అధికారులు, గ్రామ ప్రముఖులు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.

## పులిచింతల విద్యుత్ కేంద్రం వద్ద తీవ్ర ఉద్రిక్తత
# ఆర్టిజన్ ఉద్యోగాల కోసం కాంట్రాక్ట్ కార్మికుల ఆందోళన



సమయం ప్రతినిధి, నల్లగొండ : సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలంలోని పులిచింతల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం వద్ద సోమవారం తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తమకు ఇచ్చిన హామీ ప్రకారం ఉద్యోగాలు కల్పించాలంటూ కాంట్రాక్టు కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ధర్నాకు దిగారు. ఈ ఆందోళన క్రమంలో కొందరు కార్మికులు పెట్రోల్ పోసుకుని ఆత్మహూతికి యత్నించడం అక్కడ తీవ్ర కలకలం రేపింది. పులిచింతల ప్రాజెక్టులో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు వారి అనుభవాన్ని బట్టి ఆర్టిజన్ ఉద్యోగాలు ఇస్తామని గతంలో ఉన్నతాధికారులు, యాజమాన్యం స్పష్టమైన హామీ ఇచ్చారు. అయితే, ప్రస్తుతం అధికారులు ఆ హామీని పక్కనబెట్టి మాట మార్చారని కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తమకు న్యాయం చేయాలంటూ రెగ్యులర్ ఉద్యోగులను, ఉన్నతాధికారులను ఎవరినీ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం లోపలికి వెళ్లకుండా గేట్ల వద్దే ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. న్యాయం జరిగేంత వరకు విధుల్లోకి చేరేది లేదని గేటు ముందు బైఠాయించి నిరసన తెలుపుతున్న క్రమంలో, అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో ఆందోళన ఉధృతంగా మారింది. ఈ క్రమంలో మనస్తాపానికి గురైన కొంతమంది కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించారు. అప్రమత్తమైన తోటి కార్మికులు, అక్కడ విధుల్లో ఉన్న పోలీసులు వెంటనే వారిని అడ్డుకుని, పెట్రోల్ డబ్బాలను స్వాధీనం చేసుకున్నారు. ఆత్మహూతికి యత్నించిన వారిని పోలీసులు ముందస్తు జాగ్రత్తగా అదుపులోకి తీసుకున్నారు.

రంగంలోకి భారీ పోలీస్ బందోబస్తు

పరిస్థితి చేతులు దాటిపోయే ప్రమాదం ఉండటంతో అక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రస్తుతానికి ఉద్రిక్తతను అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. సమస్య తీవ్రత దృష్ట్యా పోలీసు ఉన్నతాధికారులు విద్యుత్ కేంద్రం యాజమాన్యంతో, ఉన్నతాధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు. కార్మికుల పక్షాన నిలబడి తాత్కాలికంగా ఆందోళన విరమింపజేసేందుకు చర్చలు నడుపుతున్నప్పటికీ, యాజమాన్యం నుండి ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన అధికారిక హామీ లభించలేదు. తమ డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళనను కొనసాగిస్తామని కార్మిక సంఘాలు స్పష్టం చేస్తున్నాయి.

## నవోదయలో చదివే ప్రతి విద్యార్థి జాతీయ స్థాయిలో రాణించాలి

నాగర్ కర్నూల్ సమయం ప్రతినిధి (జులై 6): గ్రామీణ ప్రాంతాల ప్రతిభావంతులైన విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న అత్యున్నత విద్యా అవకాశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని విద్యార్థులకు నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సూచించారు. విద్యార్థులు కేవలం పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా విజ్ఞానం, సాధారణ జ్ఞానం, వ్యక్తిత్వ వికాసం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించే స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు. సోమవారం ఉదయం నాగర్‌కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని బీజినపల్లి మండలంలోని వట్టెం జవహర్ నవోదయ విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కొనసాగుతున్న విద్యా బోధన, విద్యార్థులకు అందుతున్న వసతి, భోజనం, ప్రయోగశాలలు, తరగతి గదుల నిర్వహణ, విద్యా ప్రమాణాలను సమగ్రంగా పరిశీలించారు. ఒక్కో తరగతి గదిలోకి వెళ్లి ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును నిశితంగా గమనించడంతో పాటు విద్యార్థులతో నేరుగా సంభాషించి వారి విద్యా ప్రగతి, అవగాహన, సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

## వర్షాలు కురవాలంటూ నదీ జలాలలతో గ్రామ దేవతలకు అభిషేకాలు, పూజలు


సమయం ప్రతినిధి: జోగులాంబ గద్వాల జిల్లా వానాకాలం సీజన్ ప్రారంభమై జోగుళాంబ 35 రోజులు గడుస్తున్న గద్వాల జిల్లాలో ఇప్పటిల వరకు వర్షాలు కురవకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో మల్దకల్ మండలం బిజ్వారం గ్రామానికి చెందిన రైతులు, యువకులు ఎద్దుల బండ్ల మీద గద్వాలలోని కృష్ణానది కి బయలుదేరి. అక్కడ నదిలో నుంచి బిందెలలో నదీ జలాలను తీసుకవచ్చి గ్రామంలో ఉన్న శివుడు, గ్రామ దేవతల విగ్రహాలకు జలాభిషేకాలు చేశారు. ఆ వరుణ దేవున్ని వేడుకుంటూ సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని వేడుకున్నారు.

## పాలిటెక్నిక్ కళాశాలకు బస్సులు నడుపాలని విద్యార్థుల ఆందోళన



సమయం ప్రతినిధి: జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల్ మండలం గోనుపాడు వద్ద గల పాలిటెక్నిక్ కళాశాలకు ?సరైన రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల చాలా మంది విద్యార్థులు కళాశాలకు రాకపోకలు సాగించడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గద్వాల అర్టీసి బస్టాండ్ నుంచి అదనపు బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ గద్వాల ఆర్టీసి బస్టాండ్ నుంచి పాలిటెక్నిక్ కళాశాలకు బస్సు సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సాయంత్రం వేళల్లో కళాశాల వద్ద బస్సులు ఆపకపోవడంతో విద్యార్థులు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోంది అని ఆవేధన వ్యక్తం చేశారు. గద్వాల నుంచి అదనపు బస్సు ఏర్పాటు చేయాలని కోరారు.

## బీఆర్ఎస్ శ్రేణులతో మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేక సమావేశం



కౌకుంట్ల, జూలై 6 (సమయం ప్రతినిధి): మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని కౌకుంట్ల మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇన్‌చార్జ్‌లతో దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కౌకుంట్ల మండల పరిధిలోని రాజోలి, పుట్టపల్లి, ఇప్రంపల్లి, కౌకుంట్ల గ్రామాలకు చెందిన బూత్‌ల వారీగా ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. అలాగే భారత ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (SIR) కార్యక్రమంపై ప్రతి కార్యకర్త పూర్తి అవగాహన కలిగి ఉండాలని, అర్హులైన ఓటర్లందరికీ అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గ్రామ స్థాయి నుంచి బూత్ స్థాయి వరకు మరింత పటిష్ఠం చేయాలని, ప్రతి బూత్‌లో పార్టీ కార్యకలాపాలను చురుకుగా నిర్వహిస్తూ ప్రజల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో పాటు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

# బీఎల్‌వో డ్యూటీలు రద్దు చేయాలి



మహబూబాబాద్, జూలై 6, సమయం ప్రతినిధి : అంగన్వాడీ టీచర్లకు బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్‌వో) విధులను అప్పగించే నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి, అంగన్వాడీ జిల్లా కార్యదర్శి గుండు సులోచన, జిల్లా అధ్యక్షురాలు బెస్త సంపూర్ణ అన్నారు. సోమవారం అంగన్వాడీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మహబూబాబాద్ జిల్లా ప్రజావాణిలో జిల్లా డిప్యూటీ కలెక్టర్ అనిల్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లకు ఇప్పటికే అనేక బాధ్యతలు ఉన్నాయని, అదనంగా బీఎల్‌వో విధులు అప్పగించడం వల్ల తీవ్ర మానసిక ఒత్తిడి, పని భారం పెరుగుతుందని అన్నారు. ఒకేసారి పలు రకాల పనులు నిర్వహించాల్సి రావడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో పాటు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందాల్సిన సేవలు దెబ్బతింటాయని పేర్కొన్నారు. ప్రీ ప్రీ-స్కూల్ విద్య, పోషకాహార కార్యక్రమాలు, ఐసీడీఎస్ సేవల అమలుపై కూడా ప్రతికూల ప్రభావం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అంగన్వాడీ సిబ్బంది అసలు విధులను పక్కనపెట్టి ఇతర శాఖల పనులు అప్పగించడం ద్వారా ఐసీడీఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అంగన్వాడీ టీచర్లకు బీఎల్‌వో విధులు అప్పగించే నిర్ణయాన్ని రద్దు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దారా సుజాత, గుగులోతు సరోజ, కాటరోజా, స్నేహబిందు, నీలావతి, మంగమ్మ, భారతి, వెంకటమ్మ పాల్గొన్నారు.

# డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళులు



షాద్‌నగర్, జూలై 6 (సమయం ప్రతినిధి): భారత మాజీ ఉప ప్రధానమంత్రి, ప్రముఖ దళిత నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 41వ వర్ధంతి సందర్భంగా షాద్‌నగర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. కాంగ్రెస్ నాయకుడు జాంగారి రవి ఆధ్వర్యంలో బ్లాక్ కార్యాలయం ఎదుట ఉన్న డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వం మాట్లాడుతూ, దాదాపు ఐదు దశాబ్దాల రాజకీయ జీవితంలో 40 సంవత్సరాలకు పైగా పార్లమెంట్ సభ్యుడిగా, కార్మిక, రక్షణ, వ్యవసాయ శాఖల మంత్రిగా విశిష్ట సేవలు అందించిన మహోన్నత నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. చైనా, పాకిస్థాన్ యుద్ధాల సమయంలో రక్షణ శాఖ మంత్రిగా దేశ భద్రతకు విశేష సేవలందించారని పేర్కొన్నారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు పి. వెంకట్ రాంరెడ్డి మాట్లాడుతూ, దేశ తొలి కార్మిక శాఖ మంత్రిగా, వ్యవసాయ శాఖ మంత్రిగా ఆహార భద్రత కోసం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత బాధేపల్లి సిద్ధార్థ మాట్లాడుతూ, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ హక్కుల రూపకర్త అయితే, ఆ హక్కులు అమలయ్యేలా పార్లమెంట్‌లో నిరంతరం పోరాడిన నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు కరోళ్ళ సురేందర్ మాట్లాడుతూ, దేశ అభివృద్ధి, దళితుల సాధికారత, రిజర్వేషన్ వ్యవస్థ బలోపేతానికి జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. కాంగ్రెస్ నాయకుడు జాంగారి రవి మాట్లాడుతూ, దళిత, బహుజనుల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన గొప్ప ప్రజానాయకుడు, పరిపాలనాదక్షుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బస్వం, మాజీ జెడ్పీటీసీ పి. వెంకట్ రాంరెడ్డి, బాధేపల్లి సిద్ధార్థ, కరోళ్ళ సురేందర్, తుపాకుల శేఖర్ ముదిరాజ్, సర్పంచ్ రమేష్, వావిలాల సుజీవన్, జాంగారి జంగయ్య, రవితేజ, బొరిగే నరేందర్, త్రిప్పిశెట్టి కర్ణకర్, పోలే శ్రీహరి, సింగపగ జంగయ్యతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు, జేఏసీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అమరచింత హై స్కూల్ భవనం కూల్చి వేయాలి

### అదనపు కలెక్టర్కు వ్యకాస వినతి

అమరచింత : అమరచింత హైస్కూల్ పాత భవనం కూల్చివేయాలని కోరుతూ వనపర్తి అదనపు కలెక్టర్.కిమ్య నాయక్ కి ప్రజావాణి లో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వినతి పత్రం సమర్పించింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎస్. అజయ్ మండలఅధ్యక్షులు కె. శంకర్.లు మాట్లాడుతు.. గత 50సంవత్సరాల క్రితం క్రితం నిర్మించిన పురాతన భవనం కావడంతోజూన్ 28న అమరచింత గ్రామానికి చెందిన పగుడాకుల పవన్ కుమార్ అనే విద్యార్థి పాత భవనం కింద కూర్చొని సెదతీరుతుశీడగా పాత స్కూల్ సజ్జా కూలి ఆ విద్యార్థికి ఎడమ కాలుకు తీవ్రగాయాలు అయ్యి ప్రవేట్ హాస్పిటల్ లో లక్షలు ఖర్చు పెట్టుకుని తిరుగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ విద్యార్తి వైద్య ఖర్చులకు అయ్యే వ్యయం ను ప్రభుత్వ భరించాలని డిమాండ్ చేశారు. ఆ పురాత భవనంను వెంటనే కూల్చివేతకు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు . ప్రతిరోజు ఉదయం సాయంత్రం స్కూలు ఆవరణలో వాకర్స్ వందలాది గా వస్తూ పోతూ ఉంటారని ఈ తరుణంలో భవిష్యత్తులో మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు లేకపోలేదని వాపోయారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ గారు జిల్లా విద్యాశాకాధికారులు స్పందించి పాత పురాతన స్కూల్ బిల్డింగును కూల్చివేసి ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా కాపాడాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. ప్రస్తుతం నూతన భవనంలో స్కూలు కొనసాగుతున్నందున ఇక పాత స్కూల్ బిల్డింగ్ వెంటనే కూల్చేయాలని డిమాండ్ చేశారు గాయపడిన విద్యార్థిని కుటుంబాన్ని ఆర్థికంగా వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం ఆదుకోవాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. ఇదివరకే ప్రభుత్వ అధికారులు విద్యాశాఖ అధికారుల పర్యటన సందర్భంగా అనేకసార్లు ఈ సమస్యపై విన్నవించిన స్పందించక పోవడంతో ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు

# లాభాల బాటలో పాలమూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్

### రూ.1.29 కోట్ల నికర లాభం - సభ్యులకు 25 శాతం డివిడెండ్ - త్వరలో మరో మూడు జిల్లాల్లో శాఖలు

మహబూబ్‌నగర్, సమయం ప్రతినిధి (జులై 6): మహబూబ్‌నగర్ పట్టణంలో 1998లో స్థాపితమైన పాలమూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 28 ఏళ్లలో విశేష ప్రగతి సాధించి లాభాల బాటలో ముందుకు సాగుతోందని బ్యాంక్ చైర్మన్ కండె కుమారస్వామి తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ రూ.1.29 కోట్ల నికర లాభాన్ని నమోదు చేయడంతో పాటు సభ్యులకు రూ.55 కోట్ల రుణాలను అందించినట్లు వెల్లడించారు. అలాగే సభ్యుల నుంచి సుమారు రూ.60 కోట్ల డిపాజిట్లను సమీకరించగా, రూ.3.50 కోట్లకు పైగా వాటా మూలధనం నమోదైందన్నారు. బ్యాంకు సభ్యులకు 25 శాతం డివిడెండ్‌ను ప్రకటించినట్లు తెలిపారు. రాబోయే సంవత్సరాల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని జోగులాంబ గద్వాల్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో కొత్త శాఖలను ప్రారంభించనున్నట్లు చైర్మన్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సహకార అధికారి కృష్ణ మాట్లాడుతూ, లాభదాయకంగా నడుస్తున్న పాలమూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ త్వరలోనే మల్టీ స్టేట్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్‌గా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆడిట్ అధికారి కే. టైటస్ పాల్, బ్యాంక్ సీఈఓ రాజేంద్ర కుమార్,




సహకార శాఖ ఉద్యోగులు కల్పనా, దివ్యతో పాటు బ్యాంక్ డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏక్ పెడ్ మా కే నామ్
# అమ్మ పేరుతో మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలి




సమయం ప్రతినిధి, నల్లగొండ : పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందించడంతో పాటు విద్యార్థుల్లో ప్రకృతి పట్ల బాధ్యతను పెంచడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ , జిల్లా విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో రూపొందించిన 'ఏక్ పెడ్ మా కే నామ్ (అమ్మ పేరుతో మొక్కను నాటడం)' జాతీయ విద్యార్థి పర్యావరణ పోటీ వాల్ పోస్టర్‌ను ఆయన సోమవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తన తల్లి పేరుతో ఒక మొక్కను నాటడమే కాకుండా, దానిని సంరక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పచ్చదనం పెరగడమే కాకుండా, చిన్నతనం నుంచే ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యతాభావం అలవడుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని ప్రతి పాఠశాలలో కనీసం 10 పండ్ల మొక్కలతో పాటు ఇతర మొక్కలను నాటాలని, వాటి సంరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఆధ్వర్యంలో ఈ జాతీయ స్థాయి పర్యావరణ పోటీలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పోటీల్లో పాఠశాల, కళాశాల విద్యార్థులు, పరిశోధకులు, సాధారణ పౌరులు ఎవరైనా పాల్గొనవచ్చని వివరించారు. జిల్లాలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి 'హరిత సూర్యాపేట' నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు. అనంతరం డీఈఓ అశోక్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొనేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణను విద్యార్థుల దైనందిన జీవితంలో ఒక భాగంగా మార్చేందుకు ఈ కార్యక్రమం ఎంతో దోహదపడుతుందన్నారు. వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, డీఆర్ఓ ప్రేమ్ రాజ్, జడ్పీ సీఈఓ శిరీష, హౌసింగ్ పీడీ సిద్ధార్థ్, డీపీఓ యాదగిరి, సీపీఓ కిషన్, డీఏఓ శ్రీధర్ రెడ్డి, డీఎఫ్ఓ దామోదర్ రెడ్డిలతో పాటు పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులుకై దరఖాస్తుల ఆహ్వానం

### జూలై 10 వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని డీఈవో సూచన డిఇఓ రమేష్ కుమార్



నాగర్ కర్నూల్ సమయం ప్రతినిధి (జులై 6 ): నాగర్ కర్నూల్ జిల్లాలో విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న ఉపాధ్యాయులను జాతీయ స్థాయిలో గుర్తించి సత్కరించేందుకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ప్రతిష్ఠాత్మకంగా అందజేస్తున్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు--2026 కోసం అర్హులైన ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈవో) రమేష్ కుమార్ పత్రికా ప్రకటనలో వెల్లడించారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేసిన డీఈవో, జిల్లాలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఈ అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. విద్యా బోధనలో నూతన పద్ధతులు అమలు చేయడం, విద్యార్థుల అభ్యున్నతికి విశేష కృషి చేయడం, విద్యా ప్రమాణాల పెంపునకు చేసిన సేవలు, వినూత్న కార్యక్రమాల అమలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేయనున్నట్లు డిఇఓ తెలిపారు. అర్హులైన ఉపాధ్యాయులు జూలై 10, 2026 లోపు http://nationalawardstoteachers.education.gov.in అనే వెబ్‌సైట్‌లో తమ దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు. దరఖాస్తు నమోదు అనంతరం అవసరమైన పత్రాలు, వివరాలను జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి సమర్పించాలని డిఇఓ సూచించారు. జాతీయ స్థాయిలో ఉపాధ్యాయుల ప్రతిభకు గుర్తింపుగా లభించే ఈ అవార్డుకు జిల్లాలోని ఎక్కువ మంది అర్హులైన ఉపాధ్యాయులు దరఖాస్తు చేసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డీఈవో విజ్ఞప్తి చేశారు. దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన సందేహాలు లేదా సాంకేతిక సహాయం అవసరమైతే అకాడెమిక్ మానిటరింగ్ కోఆర్డినేటర్ కిరణ్ కుమార్ ను 9010192288 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు. జిల్లా పరిధిలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ విషయాన్ని అర్హులైన ఉపాధ్యాయులకు తెలియజేసి, నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి కోరారు.




OWNED, PRINTED AND PUBLISHED BY KARNAM BHASKAR RAO, PRINTED AT SHREYA SREE PRINTERS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST., T.S. PUBLISHED AT SREEJA SREE PUBLICATONS, H.NO.1-3-129, RAJENDRA NAGAR, MAHABUBNAGAR DIST, T.S, RNI NO: APTEL/2012/47246 EDITOR : KARNAM BHASKAR RAO, Ph: 08542-222814, Cell: 9848997085